నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | సెప్టెంబర్ 06 2023 | www.navatelangana.com

టీఆర్ఎస్‌కేవీ నుంచి సీఐటీయూలో చేరిన ఆశ వర్కర్లు



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆశ వర్కర్స్ టీఆర్ఎస్‌కేవీ నుండి సీఐటీయూలో చేరినట్లు ఆ సంఘం జిల్లా కోశాధికారి భాస్కర్ తెలిపారు. అనంతరం సూపర్‌వైజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని కాని ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. కరోనా సందర్భంగా ఆశాలు ప్రజలకు అనేక రకాల సేవలు అందించారని గుర్తు చేశారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం 18000 వేల రూపాయాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ భాలమని,శోభ,సావిత్రి,శ్రీలత, పద్మ,భవాని,కళావతి,కవిత, స్వప్న,బాబాయి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి వస్తువుల అందజేత



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవ్‌పూర్ మండలం రజక సంఘం తరఫున దుద్దెడ గ్రామానికి చెందిన ఓ పేదింటి పెళ్లి కూతురు వివాహానికి జగదేవ్‌పూర్, గజ్వేల్ మండలాలకు చెందిన రజక సంఘం నాయకులు ఉచితంగా పెళ్లి వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా దుద్దెడ గ్రామానికి చెందిన బస్వరాజు యాదగిరి-లక్ష్మీ నర్సవ్వల కూతురు రేణుక పెళ్లి సందర్భంగా మంగళవారం జగదేవ్ పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్, గజ్వేల్ మండలం ప్రెజ్ఞాపూర్ గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు మెతుకు నర్సింలు, జగదేవపూర్ మండల రజక సంఘం గౌరవ అధ్యక్షులు అక్కారం నరసింహులు%ఎ%రిటైర్డ్ ఆర్ టీసి డ్రైవర్ రాములు, పోలీస్ కానిస్టేబుల్ వీణలు కలిసి రూ.40000ల విలువైన బీరువా, మంచం, డ్రెస్సింగ్ టేబుల్, రెండు కుర్చీలు పెళ్లి కూతురు రేణుక కు అందజేశారు. అనంతరం రజక సంఘం అధ్యక్షుడు ఎల్లేష్ మాట్లాడుతూ సామాజిక రంగాల్లో సేవ చేయడం మనిషి జీవితంలో ఎంతో మానసిక ఆనందాన్ని ఇస్తుందన్నారు. మన సంపాదనలో కొంత సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తే మన జీవితాలకు సార్థకత ఏర్పడుతుందని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షుడు నర్సింలు సంఘము నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం అని సంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 30, 31 తేదీల్లో ఉమ్మడి మెదక్ జిల్లాల్లో ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రాను ఏర్పాటు చేశారు. ఇందులో విజేతలను ఎంపిక చేసే ప్రక్రియను సంగారెడ్డి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై.. రీజినల్ మేనేజర్ సుదర్శన్, డిప్యూటీ ఆర్ఎం(ఓ) దేవాదీనంతో కలిసి డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ప్రయాణికుల సమక్షంలో ఉదయం 10 -00 గంటల నుండి 10.30 వరకు డ్రా కార్యక్రమం నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రయాణించిన మహిళా ప్రయాణికుల్లో లక్కీ డిప్ ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. అందులో మొదటి బహుమతి రూ.25,000 రామక్కపేట్‌కు చెందిన బాలమని, రెండో బహుమతి రూ.15,000 కొమురవెల్లికి చెందిన కల్పన, మూడో బహుమతి రూ. 10,000 సంగారెడ్డికి చెందిన సిహెచ్. వసంత గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపి.. ఈనెల 8వ తేదీన ఎంజీబీఎస్‌లో టీఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తార న్నారు. ఈ ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.ఉపేందర్ ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టును సందర్శించిన విదేశీయులు



నవతెలంగాణ-తొగుట

13 దేశాల నుంచి 30 మంది విదేశీయులు మల్లన్న సాగర్ ప్రాజెక్టును సందర్శించారు. మంగళవారం మండలంలోని తుక్కాపూర్ సమీపంలో ఉన్న మల్లన్నసాగర్ ప్రాజెక్టును ఇంటర్ నేషనల్ ట్రేనింగ్ లో బాగంగా 13 దేశాల నుండి విచ్చేసిన 30 మంది విదేశీయులకు అండర్ గ్రౌండ్ లో నిర్మాణం చేసిన పంపు హౌస్, మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం గురించి ఇరిగేషన్ అధికారులు వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మాత్‌పల్లి సర్పంచ్



నవతెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి మండలం మాత్‌పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్ మంగళ వారం వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును హైదరాబాద్‌లో కలిశారు. తన పుట్టినరోజు సందర్భంగా మంత్రి ఆశీస్సులు పొందాడు. ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ పలువురు నాయకులున్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు వాయిదా



నవ తెలంగాణ - సిద్దిపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా 5వ మహాసభలు ఈ నెల 4,5న నిర్వహించాల్సి ఉండగా తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, త్వరలోనే తేదీలు ప్రకటించడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్ల మహాసభలు వాయిదా వేశామని, జిల్లాలోని ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు గుర్తించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవిందు, జిల్లా ఉపాధ్యక్షులు సంజీవ్, నాయకులు భాను, హరీష్, సంతు, అభినయ్ పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలలో చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ జహీరాబాద్

పట్టణంలోని కొన్ని ప్రాంతాలు పూర్తిగా నీట మునిగి ఇళ్లలోకి నీళ్ల వస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ప్రజల ఇబ్బందులు తీర్చాలని సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్ చేశారు. మంగళవారం వసంత్ విహార్‌లో నీటి మునిగిన ప్రాతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ వర్షాలకు ఎక్కడికక్కడ రోడ్లు మునిగిపోయినట్లు తెలిపారు. వసంత్ విహార్, డ్రీమిండియా కాలనీల్లో ఇళ్ల తరచూ మునిగిపోతున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరైనది కాదన్నారు. తక్షణమే పకడ్బందీగా చర్యలు తీసుకోని ఇలాంటి ఘటన జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఇతర కాలనీల, రోడ్ల నుండి వస్తున్న నీటిని కాలనీలోకి రాకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీమోద్దీన్ తిరుపతి, ముతబీర్,నరేష్, తదితరులు పాల్గొన్నారు

ఎర్రవల్లి నుంచి యాదాద్రికి పాదయాత్ర



నవతెలంగాణ-మర్కుక్

సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రి కావాలని సిఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామస్థులు మంగళశారం యాదాద్రి భువనగిరి జిల్లాలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు పాదయాత్ర ప్రారంభించినట్లు సర్పంచ్ మొండి బాగ్యలక్ష్మీ బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు నిర్వహించే, పాదయాత్రను ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు ముఖ్య అతిథులు హజరై మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్ లు, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి లతో కలిసి ప్రారంభిస్తారని తెలిపారు.

వైకుంఠధామం పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి 5 వ వార్డులో (టియుఎఫ్ఐడిసి నిధులు) రూ.75 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మానవ వ్యర్థాల శుద్ధికరణ కేంద్రం (ఎఫ్.ఎస్.టి.పి), 12వ వార్డులో రూ.1 కోటి వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం పనులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మంగళవారం పరిశీలించారు.పెండింగు లో ఉన్న ఎఫ్ఎస్ టిపి,వైకుంఠ ధామం పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కమిషనర్ గణేష్ రెడ్డిని ఆదేశించారు.ఏఈ లు యాదగిరి,పృథ్వీరాజ్ మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నిండుకున్న చెరువులు





















- మనోహరాబాద్ మండలంలో భారీ వర్షం
- తూప్రాన్‌లో 135 శాతం, మనోహరాబాద్‌లో 140 శాతం వర్షపాతం నమోదు
- చెరువును తలపిస్తున్న హైవే రోడ్డు ● రోడ్డు డివైడర్‌ను తొలగించి నీటిని మళ్లిస్తున్న అధికారులు
- కొనసాగుతున్న వరద నీరు ● ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో చెరువులు కుంటలు నిండుకున్నాయి. తూప్రాన్ మండలంలో 135 సెంటీమీటర్లు, మనోహరాబాద్ మండలంలో 140 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇరు మండలాల్లో కురిసిన వర్షానికి తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ శివారుల గల హల్దీ వాగు పెద్ద ఎత్తున పొంగిపొర్లుతుంది. కాగా మనోహరాబాద్ మండల కేంద్రంలో మాత్రం గ్రామ పెద్ద చెరువు నిండడంతో పెద్ద ఎత్తున వరద నీరు రోడ్డుపైనుండి పారుతుంది. మండలంలో ఇప్పటికే చెరువులు కుంటలు నిండ ఉండడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు దూకాయి. మండలంలోని కూచారం, జీడిపల్లి గ్రామాల చెరువులలోకి పెద్దఎత్తున వరద రావడంతో అవి అలుగులు దూకాయి. ఆ నీరంతా మనోహరాబాద్ పెద్ద చెరువులోకి రావడంతో జాతీయ రహదారిని వరద నీరు ముంచెత్తాయి. ఉదయం నుండి మొదలైన వరద నీరు కొద్ది సమయంలోనే పెద్ద వరదగా మారి రోడ్డు చెరువును తలపించింది. కాగా విషయం తెలుసుకున్న గజ్వెల్ గడ స్పెషల్ ఆఫీసర్ ముత్యంరెడ్డి ముందుగా వచ్చి నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించారు. ఉదయాన్నే మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవెందర్‌రెడ్డి హైదరాబాద్ నుండి మెదక్ వెలుతుండగా మనోహరాబాద్ వద్ద వరద ఉధృతిని చూసి అక్కడ ఆగి అధికారులకు సమాచారం అందించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం తూప్రాన్ డీఎస్‌పి యాదగిరిరెడ్డి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్‌రావ్, సీఐ శ్రీధర్, డీఈ శ్రీకాంత్, ఏఈ అనురాధ, మనోహరాబాద్ తహశీల్దార్ శ్రీనివాస్‌రావ్, ఆర్ఐ ధీక్షిత్‌కుమార్‌లు చేరుకుని నీటిని మరల్చే ప్రయత్నాలను చేశారు. జేసీబీ యంత్రం సహాయంతో జాతీయ రహదారిపై గల డివైడర్‌ను తొలగించారు. అయినప్పటికి వరద ఉధృతి అంతకంతకు పెరుగుతూనే ఉండడంతో నీరు తగ్గడంలేదు. వరద ఉధృతి ఉదయం నుండి సాయంత్రం వరకు కూడా ఆగకపోవడంతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురయ్యారు. జాతీయ రహదారి నీటినితో చెరువును తలపించింది. రోడ్డుపై వెళ్లే లారీలు సగం వరకు మునిగుతున్నాయి. ఇక టూవీలర్ వాహనాలు మాత్రం నీటిలో వెళ్లలనే పరిస్థితి నెలకొంది. కొన్ని వహనాలు నీటిలో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు.కొన్ని వాహనాలు ఆగిపోవడంతో నీటిలోనే చిక్కున్నాయి. మరికొంత మంది వాహనదారులకు ప్రజలు హైవే అథారిటీ అధికారులు సహకరించారు. కొందరు నీటి ఉధృతికి వాహనంపై నుండి కిందపడి ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుండి మొదలైన చిన్నపాటి వరద సాయంత్రం వరకు ఇంకా పెరిగింది. సాయంత్రం వరకు వరద నీరు తగ్గని పరిస్థితి నెలకొంది. వరద నీరు అధికంగా రావడంతో మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు, ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే దారి పూర్తిగా వరదలో చిక్కుకుపోవడంతో కార్యాలయాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

నవతెలంగాణ-వట్‌పల్లి: గత మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతు న్నాయి. దీంతో పంటలన్నీ నీట మునిగి.. పొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మొన్నటివరకు నెలకు పైగా వర్షం లేకపోవడంతో పంటలన్నీ ఎండిపోయే దుస్థికి వచ్చాయి. ఈ నేపథ్యంలో మూడ్రోజుల క్రితం వర్షం పడడం తో రైతన్న సంతోషించాడు. కానీ మూడ్రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు పడుతూనే ఉండడంతో.. పంటలు నీటముగాయి. దీంతో నీటి నిల్వకు పంట దెబ్బతిని నష్టం వాటిల్లే ప్రమాదమున్నదని రైతులు వాపోతున్నారు. పెసర, మినుము పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని.. చేతికి వచ్చిన పంటలు నోటికి రాకుండా నేల పాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వర్షం ఆగితే.. కొంతమేరైనా పంట చేతికొస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా ఈ వర్షాలతో రోడ్లు కూడా ధ్వంసమై.. గుంతల్లో నీరు నిండడంతో చెరువులను తలపిస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

నవతెలంగాణ - నార్సింగి: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని ఖాన్ తలాబ్ (కాముని చెరువు), కాశంపల్లి కుంట, శేరిపల్లి గుండు చెరువు నిండు కుండలా మారాయి. గన్నేరువాగు ఉధృతంగా పారుతోంది. మంగళవారం ఉదయం నుంచి ఖాన్ తలాబ్, గుండు చెరువులు అలుగులు పారుతున్నాయి. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

నవతెలంగాణ - నిజాంపేట

గత మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున మండలంలోని చెరువులు కుంటలు పుష్కలంగా నిండుకుండల్లా కనిపిస్తున్నాయి. మత్తళ్ల పారుతున్నాయి. 15 రోజుల క్రితం పడినట్లయితే మొక్కజొన్న పంటకు ఎంతో మేలు జరిగేదని రైతులు అంటున్నారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలు మాత్రం రైతులకు లాభమే అంటున్నారు. రైతులు ముత్యాల సత్యనారాయణరెడ్డి, పంజా శ్రీనివాస్ మాట్లాడుతూ వరి, చెరుకు, పత్తి, మొక్కజొన్న పంటలకు ఈ వర్షాలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. వర్షాలతో భూగర్భ జలాలు పెరిగి యాసంగి పంట వరకు బోర్లు పుష్కలంగా పోస్తాయన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి దేశాన్ని పాలించే హక్కు లేదు

- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామన్న హామీ ఏమైందీ?
- పేదలపై పన్నులు..పెద్దలకు రాయితీలు.. ఇదే మోడీ సర్కార్ విధానం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు





నవతెలంగాణ-సంగారెడ్డి

ధరలు పెంచి పేద ప్రజలను నడ్డి విరుస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి దేశాన్ని పాలించే హక్కు లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు విమర్శించారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పిస్తానన్న మోడీ ప్రభుత్వం హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక కొత్తబస్టాండ్ వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. పేదలపై అనేక భారాలు మోపుతూ పన్నులు విధిస్తున్న మోడీ ప్రభుత్వం.. పెద్దలకు, కార్పొరేట్ శక్తులకు మాత్రం రాయితీలు ఇస్తున్నదని విమర్శించారు. కేంద్రంలో మోడీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో అనేక మత కలహాలు, కుల కొట్లాటలు జరుగుతున్నాయన్నారు. ప్రాంతీయ విభేదాలతో ప్రజలను రెచ్చగొట్టి ఘర్షణల మధ్య పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలో అవినీతి అక్రమాలు అరికడుతూ.. అవినీతి రహిత పాలన అందిస్తానని వాగ్దానం చేసిన మోడీ.. నేడు దేశ సంపద మొత్తం ఆదానికి, అంబానికి దోచిపెడుతున్నాడని ఆరోపించారు. ప్రజలపై అనేక భారాలు మోపుతున్నాడని విమర్శించారు. పసిపిల్లలు తాగే పాలు, పెరుగు నుంచి విద్యార్థులపై పెన్ను, పుస్తకాలు, పెన్సిల్ అన్నింటిపౌ జీఎస్టీ విధించి ధరల భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేస్తూ వెనకబడిన తరగతులకు.. షెడ్యూల్ కులాల, షెడ్యూలు తెగలకు రిజర్వేషన్ లేకుండా ఉపాధికి దూరం చేస్తున్నాడని మండిపడ్డారు.కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా విభజించి కార్మికుల పొట్టగొడుతున్నాడన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రుణాలు మాఫీ చేస్తూ రైతులకు మాత్రం రుణాలు మాఫీ చేయడం లేదన్నారు. ఇప్పటికైనా దేశ ప్రజలు బీజేపీ పరిపాలనలో జరుగుతున్న దురాగతాలను గుర్తించి.. బీజేపీ మతతత్వ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. భారతదేశాన్ని లౌకిక సెక్యులర్ దేశంగా కాపాడుకోవాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మానిక్, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, నాయకులు అశోక్, కష్ణ, శ్రీనివాస్ గౌడ్, మని, దత్తు, సాయిలు, పంతులమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నదన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా కార్పొరేటు భూస్వామ్య విధానాలను అమలు చేస్తూ 90 శాతం ఉన్న పేద మధ్యతరగతి కార్మిక కర్షక వర్గాల ప్రజల అవసరాలను, సంక్షేమాన్ని పూర్తిగా మరిచిపోయి దేశంలోని బడా కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందన్నారు. కార్మికులను నూతన కార్మిక చట్టాల పేరుతో పాత చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు కోడ్లను ప్రవేశపెట్టి కార్మికుల పనిగంటలు పెంచి కనీస వేతనాలను అమలు చేయకుండా వ్యవహరిస్తున్నదన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ సేవా రంగ సంస్థలన్నీటిని బడా కార్పొరేట్లకు అప్పజెప్పి ప్రజల మీద అనేక భారాలు మోపుతున్నారని విద్యా వైద్యము ప్రైవేటు పెట్టుబడిదారులకు ధారాధత్వం చేయడం వల్ల పేదలకు విద్యా వైద్యం దూరమైందన్నారు. విద్యుత్తు ప్రైవేటీకరణతో రైతుల బోరుబావులకు మీటర్లు బిగించాలని, రైతులను వ్యవసాయం నుండి దూరం చేయాలని కుట్రలు పన్నుతూ రైతులు పండించే ధాన్యాన్ని అమ్ముకోకుండా మార్కెట్లను లేకుండా చేస్తూ మద్దతు ధరను అమలు చేయడం లేదని డిమాండ్ చేశారు. మణిపూర్ లో జరుగుతున్న మారణ హెూమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. అక్కడ అల్లర్లను నిలిపివేయడానికి ఏ చర్యలు తీసుకోవడం లేదన్నారు. దళితులపై, గిరిజనులపై, ముస్లింలపై, మహిళలపై దాడులు చేయిస్తూ భారతదేశ మతసామరస్యాన్ని లౌకికత్వాన్ని మంట కలుపుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని భారత దేశంలో అమలు చేయాలని కుట్రలు పన్నుతోందన్నారు. వివిధ మతాల ప్రజలు గల ఈ భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలని చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో పీడిత ప్రజలంతా ఐక్యం కావాలన్నారు. పెద్ద ఎత్తున పోరాటాల్లో పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు సింగిరెడ్డి నవీన, నాయకులు మామిడాల కనకయ్య,కొండం సంజీవ్ కుమార్, లక్ష్మి, చంద్రం, రాములు పాల్గొన్నారు.

ఐఓసీ భవనం ప్రారంభానికి సిద్ధం చేయండి

నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రూ.17 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ (ఐఓసి) భవనాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్టు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ తెలిపారు. మంగళవారం ఐఓసీ భవన పనులను అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి కలెక్టర్ ప్రశాంత్ జీవల్‌పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంచాయతీ రాజ్, మున్సిపల్,ఎలక్ట్రిసిటీ,మిషన్ భగీరథ,ఫారెస్ట్,రెవెన్యూ శాఖలకు సంబంధించిన అధికారులకు,కాంట్రాక్టర్ కు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు. నాణ్యతలో రాజీ పడకుండా ఎక్కువ మొత్తంలో కూలీలను సమకూర్చి ఐఓసీ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సమీకృత కార్యాలయ సముదాయం చుట్టూ సీసీ కెమెరాల ఏర్పాటు, పెద్ద పెద్ద మొక్కలు నాటుట,విద్యుత్ పనులు, మిషన్ భగీరథ కనెక్షన్లు,మరుగుదొడ్ల నిర్మాణం,మీటింగ్ హాల్,సబ్ రిజిస్ట్రార్, ధరణి సెక్షన్,తహసీల్దార్,ఆర్ ఓ ఛాంబర్, పంచాయతీరాజ్ ఏఈ,ఫారెస్ట్ రేంజ్, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ఇలా ప్రతి గదిని వారు పరిశీలించారు.ప్రతి కార్యాలయంనకు సంబంధించిన గదులకు నంబర్లు ,పేర్లతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.పనులను వెంటవెంటనే పూర్తి చేస్తూ త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పిఆర్ డిఈ విజయ ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,తహసిల్దార్ జయంత్,ఎంపీడీవో భాస్కర శర్మ,పిఆర్ ఏఈ రిజ్వాన్,ఆర్ ఐ నరసింహారెడ్డి,పలువురున్నారు.



పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, పేదల సొంతింటికల సాకారం చేసే దిశగా సకల సౌకర్యాలతో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మిస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల లక్కీ డ్రాలో రెండు పడకల గదులు దక్కించుకున్న 260 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశామన్నారు. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ లను అందించాడన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించినట్టు తెలిపారు. లబ్ధిదారుల కేటాయింపులో ఎవరి జోక్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. పేదవారు ఆత్మ గౌరవంతో బ్రతకాలనే ఉద్దేశ్యంతో ఇళ్ళు కట్టించడం జరిగిందని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్నివిధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వరంగల్ జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, జడ్పీ వైస్ చైర్మన్ రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీలు లకావత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మీ బిలునాయక్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వికలాంగుల స్లాట్ బుకింగ్ సమస్యకు పరిష్కారం



నవతెలంగాణ-జహీరాబాద్

వికలాంగులు స్లాట్ బుకింగ్‌లో పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించినట్టు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు తెలిపారు. ఈనెల 13వ తేదీన సదరం క్యాంప్‌లో పాల్గొనేందుకు స్లాట్ బుకింగ్ చేసుకుకోవడానికి వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని వికలాంగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఆయన వెంటనే స్పందించారు. జిల్లా కలెక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి వికలాంగులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మరికొన్ని స్లాట్లు పెంచి.. వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు వికలాంగులు కృతజ్ఞతలు తెలిపారు.

బీసీల సింహ గర్జన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

'మేమెంతో.. మాకు అంత' అనే నినాదంతో సామాజిక న్యాయం.. సబ్బండ కులాలకు రాజ్యాధికారమే ధ్యేయంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో ఈనెల 10న సరూర్‌నగర్ స్టేడియం గ్రౌండ్‌లో బీసీల సింహగర్జన నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను స్టేట్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సభకు నియోజకవర్గంలోని బీసీ నాయకులు ఉద్యోగులు, యువకులు, విద్యా ర్థులు తరలి రావాలని పలువురు బీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో ఏకైక బీసీ నాయ కులు చింతా ప్రభాకర్‌కు టికెట్ ఇవ్వడం సంతోషమన్నారు. వివిధ పార్టీలు కూడా బీసీ లకు రాజకీ యంగా ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ ఉద్యోగ సంఘం ప్రధా న కార్యదర్శి తాటిపల్లి పాండు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్, బీసీ యువత జిల్లా కన్వీనర్ రమేష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు, కురుమ యువత నియోజకవర్గ అధ్యక్షులు సోమశేఖర్, మల్లేశం మాజీ ఎంపీటీసీ, కురుమ సంఘం జిల్లాఉపాధ్యక్షులు మల్లయ్య, జలెందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని హుస్రణ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో రాజు, బుతపిల్లి మహేష్, బేగరి మనయ్య, బేగరి శంకర్, బేగరి నర్సింలు, బుతపిల్లి సాయిలు, బేగరి సాయిలు, బేగరి బాల య్య, శివకుమార్, బేగరి భీమయ్య, బేగరి మనోజ్ కుమార్, నవెద్ ఖాన్ తదితరులతోపాటు 50 మంది వారి కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం నుంచి నలుగురికి అవార్డు



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్కల్ మండలానికి చెందిన నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంగారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో.. మండలానికి చెందిన ఇంద్రసేనారెడ్డి, ఓంకార్ స్వామి, మురళీధర్, విజయ్ కుమార్ అనే నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులు జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్మెన్ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్ల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అవార్డుతోపాటు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలోమండల విద్యాధి.కారి మారుతి రాథోడ్, ఇతర అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు



నవతెలంగాణ-గుమ్మడిదల

తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా పెట్టుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను గుమ్మడిదల పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గోకని విష్ణువర్ధన్ రెడ్డి, మరాఠీ ప్రశాంత్ అనే ఇద్దరు వ్యక్తులు గుమ్మడిదల గ్రామంలో తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని గత 20 రో జులుగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఒకేరకం కేసులు పెరుగుతుండటంతో.. పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ బృందాలుగా ఏర్పడి చాకచాక్యతంతో నింది తులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బంగారం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి.. కోర్టుకు రిమాండ్ చేస్తున్నామన్నారు.నిందితులను పట్టుకున్న పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

వృద్ధాశ్రమంలో అనిల్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

కాంగ్రెస్ సీనియర్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను బొల్లారం మున్సిపల్ పరిధిలో గల మల్లన్నబస్తి లార్డు అనాథ వృద్ధాశ్ర మంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతిరెడ్డి బాలసుబ్రమణ్య రెడ్డి హాజరై.. కేక్‌కట్ చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు లావణ్య, బొల్లారం కాంగ్రెస్ నాయకులు కుర్మ య్య, ఈశ్వర్‌రావు, నవీన్‌రెడ్డి, హనుమంతు, కుమార్, సతీష్, ఉపేంద్ర, యూత్ కాంగ్రెస్ నందు, రంగ, సాయినిఖిల్, నరసింహ, సాయితరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



నవతెలంగాణ-గుమ్మడిదల

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని.. మంగళవారం గుమ్మ డిదల పంచాయతీ కార్యాలయంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ గ్రామ పాలకవర్గం సభ్యులతో కలిసి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు, యువకులు గురువులను పూజించుకునే సాంప్రదాయాన్ని మరువకుండా జరుపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల నరసింహా రెడ్డి, ఉప సర్పంచ్ డాకూరి మొగులయ, గ్రామ పాలక వర్గ సభ్యులు కాలకంటి రవీందర్ రెడ్డి, అతినారం రాము, పంచాయతి కార్యదర్శి రాములు, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతలో పరిశ్రమలు ముందుండాలి



నవతెలంగాణ-జిన్నారం

సామాజిక బాధ్యతలో పరిశ్రమలు ముందుడాలని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ అన్నారు. మండలం పరిధిలోని వావిలాలలో ఏషియన్ పెయింట్ లిమిటెడ్ పటాన్చెరువు ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో ఇంటిగ్రేటెడ్ వాటర్ రిసోర్స్ మేనేజ్మెంట్ నేపథ్యంలో నేషనల్ అగ్రో ఫౌండేషన్ సంస్థ సహకారంతో నిర్మించిన కుంటలు, చెక్ డ్యాములను పరిశ్రమ ప్లాంట్ హెడ్ శ్రీహరితో కలిసి ఎంపీపీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వావిలాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పరిశ్ర మలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కిందట స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్ మేనేజర్ దివ్యాంశు, సంజయ్, హరి,వావిలాల సర్పంచ్ సుశాంతి నవనీత్ రెడ్డి, లక్ష్మీపతి గూడెం సర్పంచ్ లావణ్య జీవన్, సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, నేషనల్ అగ్రో ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, హరికుమార్, శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ మోసెస్‌లో పాల్గొని.. ప్రతి భ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అవార్డులను అందిం చారు. ఆనందం జరి గిన కార్యక్రమంలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ దినోత్సవం చాలా విలువలతో కూడుకున్నదన్నారు. ఈ దినోత్సవం రోజున చిన్నారులు రకరకాల వేషధారణతో తమ ప్రతిబను కనబరుస్తారన్నారు. విద్యార్థులతోపాటు ఉపా ధ్యాయులను కూడా ప్రోత్స హించాలని పాఠశాల యజమాన్యం వివిధ రకాల పోటీ లను కూడా నిర్వ హించి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు సన్మానించింది. ఈ కార్య క్రమంలో పాఠశాల అధ్యాపకులు శిరీష ,స్వప్న, సువర్ణ, అరుణ, సౌజన్య కల్పన, ప్రియా, జవేరియా, మహేశ్వరి, ఫాతిమా, స్రవంతి, సునీత, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన దేశ్‌పాండే



నవతెలంగాణ-సంగారెడ్డి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని భారతీ య విద్యా మందిర్ కాన్సెప్ట్ స్కూల్ ఉపాధ్యాయులను బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ పూసల లింగా గౌడ్, బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, డాక్టర్ రాజు గౌడ్, సంగారెడ్డి కౌన్సిలర్ నాగరాజు, కాసిని వాసు, వెంకట నరసింహా రెడ్డి, శ్రీని వాస్, విజయ్ కుమార్, శ్రీకాంత్, అరవింద్, మీనా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేయండి

- ఏ ఒక్క ప్రాణ నష్టం జరగొద్దు
- ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడ్రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో జిల్లాలో ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలు తదితర విషయాలపై జిల్లా అధికారులు, డివిజనల్, మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో కావాల్సిన వర్షపాతం కన్నా ఎక్కువ వర్షం పడిందన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా వారిని సంరక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాటు చేసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ట్యాంక్‌లన్నింటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలించాలన్నారు. చెరువులు,కుంటలు, రోడ్స్, కల్వర్ట్స్, కాజ్వేస్ అలుగు పారుతున్నవాటిని మండల స్థాయిలో తాసిల్దార్, ఎంపీడీవో పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు గ్రామపంచాయతీ ప్రతినిధులు, కార్యదర్శితో కలిసి సంయుక్తంగా పరిశీలించి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ట్యాంకుల ను పరిశీలించి నివేదిక ఇవ్వాలని, అదేవిధంగా సమస్యాత్మకమైన వాటిని గుర్తించి వాటి వివరాలు, తీసుకున్న చర్యల నివేదికను ఇవ్వాలని, రిజర్వాయర్స్ కు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని నీటిపారుదల శాఖ ఎస్ఈకి సూచించారు. పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు.గ్రామపంచాయతీ లలో ఎంపీడీవో, పంచాయతీ సెక్రటరీ, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ వారి సిబ్బంది లో లైన్ ఏరియాలను గుర్తించి తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ కాలనీలో కూడా ఎక్కడా నీరు నిల్వ ఉండకూడదన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని స్పష్టంచేశారు .మురుగు కాలువలలో నీరు నిలవకుండా చూడాలని, నానిన గోడలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి టాంటాం వేసి వారు సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాలతో జిల్లాలో ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరగకుండా అన్ని విధాల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.వర్షాలతో పాక్షికంగా, పూర్తిగా డామేజ్ అయిన ఇండ్ల వివరాల నివేదికను ఇవ్వాలని, వారం లోగా వారికి ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.విరిగిన పోల్స్ ,తెగిన లైన్స్ ,కరంట్ స్తంభాల వద్ద, కరంట్ తీగల కింద, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉండకూడదని, అదే విదంగా బావులు వద్ద తడిసిన చేతులతో స్టాటర్ డబ్బాలు కానీ, మోటార్ సర్వీస్ వైర్ సరిచేయుట లాంటివి ప్రమాదకరమని రైతులను చైతన్య పరచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

రోడ్లు, కల్వర్టుల పరిస్థితులను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,లో లెవెల్ బ్రిడ్జిల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అన్ని పిహెచ్సిలు, సబ్ సెంటర్లు, ఆశాలు, ఏఎన్ఎంల వద్ద అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని,108 అంబులెన్స్ వాహనాలను ప్రాధాన్యత పరంగా ఆయా సెంటర్లలో అందుబాటులో ఉంచాలని డీఎంఅండ్‌హెచ్ఓ కు సూచించారు. జిల్లా మండల కేంద్రాల్లో ఆయా అధి కారులు అందుబాటులో ఉండాలన్నారు.

జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ.. చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరించాలని, అదేవిధంగా గొర్రెలు, మేకలు, పశువులను బయటకు తీసుకువెళ్ల వద్దని సూచించాలని ఆయా అధికారులకు ఆదేశించారు. రోడ్లపై నుండి నీటి ప్రవాహం వెళ్తున్న చోట దారి మూసివేసి, ప్రమాద హెచ్చరిక బోర్డ్స్‌ను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, ఆర్అండ్‌బి పంచాయతీరాజ్, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, పోలీస్, వ్యవసాయ, పంచాయతీ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మండల మరియు డివిజనల్ స్థాయి అధికా రులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, డీఎల్పిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.



రూ.2.50లక్షల ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన చాకలి వీరయ్యకు రూ.2,50,000 సీఎం సహాయ నిధి ఎల్వోసీని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జడ్పీ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్లు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరివి ఆంజనేయులు, నాయకులు మంగంపేట నరేందర్,కప్పర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని హుస్రణ గ్రామానికి చెందిన రాంరెడ్డి కుమారుడు బసిరెడ్డికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.1,00,000, అలాగే హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన సిద్దయ్య స్వామి భార్య శోభకు రూ.35,000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యేతోపాటు మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్ తదితరులు ఉన్నారు.

సరిహద్దులో నేరాల అదుపునకు ఉమ్మడి సహకారం

- జిల్లా అడిషనల్ ఎస్పీ అశోక్ కుమార్



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర సరిహద్దులో నేరాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు.. సరిహద్దు రాష్ట్రాల పోలీసులతో అంగీకారం కుదిరిందని జిల్లా అడిషనల్ ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని మహేంద్రఅండ్ మహేంద్ర అతిథి గృహంలో కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల పోలీస్ అధికారులతో మంగళవారం నిర్వహించిన బార్డర్ సమావేశానికి అడిషనల్ ఎస్పీ అధ్యక్షత వహించి మాట్లాడారు. తెలంగాణలో రాబోవు 2023 శాసనసభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సరిహద్దుపై తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరస్పర సహకారానికి సరిహద్దు పోలీసుల అంగీకారంతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సామరాహిక నిర్ణయానికి వచ్చినట్లు తెలి పారు. కర్ణాటక, మహారాష్ట్రల నుండి వస్తున్న వాహనాల తనిఖీకి ప్రత్యేక చెక్ పోస్టుల ఏర్పాటు.. ఆయా రాష్ట్రాల నుంచి తెలంగాణ లోకి వ్యాపార నిమిత్తం వస్తున్న వారు సరైన ధ్రువపత్రాలు తీసుకురాకపోతే చర్యలు తీసుకోవాలని నిర్ణయిం చావన్నారు. సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న సమన్వయ సమావేశాలతో అనేక నేరాలను అరికట్టగలిగామని అడిషనల్ ఎస్పీ తెలి పారు. హత్యలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎన్నో చర్యలు చేపట్టామన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర పోలీసుల పరస్పర సహకారంతో నేరాలను కూడా అదుపు చేయగలుగుతున్నామన్నారు. ఆయా రాష్ట్రాల్లో నేరాలకు పాల్పడిన వారు తెలంగాణలో తలదాచుకునేందుకు.. ఇక్కడ నేరాలకు పాల్పడిన వారు ఆయా రాష్ట్రాలకు వెళ్లి తలదాచుకుంటారు. అలాంటి వారిపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సమా వేశంలో జహీరాబాద్ ఆర్డీవో వెంకటారెడ్డి, డీఎస్పీ వి.రఘు, కర్ణాటక రాష్ట్ర అడిషనల్ ఎస్పీ శివాంశు రాజ్‌పుత్, ఐపీఎస్ హుమ్నాబాద్, డీఎస్పీ బీదర్, డీఎస్పీ చించోలి, అన్ని సిఐలు చిటిగుప్ప, చించోలి, బీదర్ రూరల్, భీమల్‌ఖేడ్ మరియు సిఐ జహీరాబాద్ టౌన్, జహీరాబాద్ రూరల్, ఫారెస్ట్ రేంజ్ అధికారి రాధికారెడ్డి, ఎక్సైజ్ బీదర్, హుమ్నాబాద్, చించోలి , జహీరాబాద్ సబ్‌డివిజన్ ఎస్ఐలు, తహసీల్దార్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఏకధాటి వర్షాల వల్ల ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాణికరావు సూచించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అక్కడక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతున్నదని.. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఎక్కడైనా కరెంటు స్తంభాలు వంగి ఉండడం, చెట్ల దగ్గర వైర్లు వేలాడుతూ ఉంటే వెంటనే తగు చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రజలను కూడా అప్రమత్తం చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే తగు చర్యలు తీసుకుని.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు డిఈ లక్ష్మీ నారాయణ, ఏఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-కంది, జహీరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కంది, జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయాల ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కందిలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నర్సిములు జహీరాబాద్‌లో ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్‌లు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తుల కొమ్ముగాస్తున్నాయన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరల్ని పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వాలు పెద్దలకు ఆస్తిపాస్తుల్ని కట్టబెడుతూ.. ప్రజాధనాన్ని వృథా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 శాతం ఉన్న పేద ప్రజల ఓట్లతో ప్రభుత్వాలు ఎన్నిక అయ్యాయని.. కేవలం 10శాతం ఉన్న కార్పొరేట్ శక్తుల ఓట్లతో కాదని గుర్తించాలన్నారు. కొందరు పెద్దలు ఎకరాలకు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తుంటే పట్టించుకోకుండా.. పేదలు 100 గజాలు జాగ అడిగితే కర్కశంగా వ్యవహరించి.. కేసులు పెట్టడం సరికాదన్నారు. ప్రతీ పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలని.. లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో కందిలో మండల కార్యదర్శి ఎన్.శ్రీనివాస్,శేఖర్, సి.హెచ్. నరసింహులు, సుజాత, సువర్ణ, నసీమా, సాబేర్, రత్నయ్య, నరసింహులు, జహీరాబాద్‌లో పార్టీ నాయకులు సలీముద్దీన్, తిరుపతి, నరేష్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా, కృతజ్ఞతాపూర్వకంగా నిర్వ హించారు. యువతను సన్మార్గంలో నడుపుతూ, భవిష్యత్తు తరా లకు స్ఫూర్తినిచ్చేలా అంకిత భావంతో పనిచేస్తున్న విద్యావే త్తలను ఈ సందర్భంగా సత్కరించారు. గౌరవప్రదమైన అధ్యాప కులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి పలు కార్యక్ర మాలను నిర్వహించారు. గీతం హైదరాబాద్ అధ్యాపకులకు కలకాలం గుర్తుండిపోయేలా ఉపా ధ్యాయ దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించి, వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, మంత్ర ముగ్ధులను చేసే ప్రదర్శనల ద్వారా వారి ప్రతిభను ప్రదర్శి ంచారు. విదా ్యర్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్న అధ్యాపకులకు గీతం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి యజేశారు. విద్యార్థుల అంకితభావం, అభిరుచి, అచంచలమైన నిబద్ధత మనందరికీ స్ఫూర్తినిస్తాయని, ఈ కార్యక్రమ నిర్వహణలో వారి అమూల్యమైన సహకారం గర్వించదగినద న్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్నా తి కె.నగేష్ స్వాగత వచనాలతో ఆరంభమైన ఈ వేడుకలలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మధుర క్షణాలను పంచుకున్నారు.

అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

అంగన్వాడీ టీచర్లను అన్ని రకాలైన ప్రభుత్వ సేవలకు వినియోగించుకుంటున్నప్పటికీ.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ మాత్రం లక్ష రూపాయలు చెల్లిస్తామనడం తీవ్ర అన్యాయమని వట్‌పల్లి మండల అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో జనన, మరణ, గర్భిణీలకు, బాలింతలకు సేవలను అందించడంతోపాటు ఓటర్ నమోదు మొదలుకొని ప్రతి విధమైన పనిని ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల తోని చేపడుతున్నదన్నారు. ఇతర శాఖలలో కిందిస్థాయి ఉద్యోగులు ఉన్నప్పటికీ వారితో ప్రభుత్వ సంబంధమైన పనులను చేపట్టకుండా అంగన్వాడి టీచర్లనే వినియోగించుకోవడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని.. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను రూ.5 లక్షల వరకు పెంచాలని.. ప్రభుత్వ అలవెన్సులన్నింటని అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూమమ్మ అంజమ్మ తదితర అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

'సెయింట్ ఆంథోనీస్'లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం ఎదుట జ్యోతి ప్రజ్వలన గావించి, పటాన్ని పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల అధినేత ఈ.సాల్మన్‌రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను, గురువు గొప్పతనాన్ని కొనియాడారు. సమాజంలో తలెత్తుకుని తిరిగేటట్టు చేసేది విద్య మాత్రమే అన్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవచేసేవారు గురువులే అని కొనియాడారు. అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి విజ్ఞానమనే వెలుతురును నింపేవారు గురువులు అన్నారు. 25 ఏండ్లు కష్టపడితే 75 ఏండ్లు సుఖసంతోషాలతో జీవించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ఈ. పాపులమ్మ, పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ్ కుమార్‌రెడ్డి,సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి, ఉపాధ్యాయులకు, విద్యార్థులు జ్ఞాపికలను అందజేశారు.

ఆలుగడ్డ సాగులో విత్తన ఎంపిక కీలకం



నవతెలంగాణ-జహీరాబాద్

ఆలుగడ్డ సాగు చేస్తున్న రైతులు విత్తన ఎంపికలు పలు సూచనలు పాటిస్తే అధిక ఉత్పత్తిని సాధించవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. జహీరాబాద్ మండలం రంజోల్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో.. ఆలుగడ్డ సాగులో చేపట్టాల్సిన వివిధ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆలుగడ్డ సాగులో విత్తన ఎంపిక అత్యంత కీలకమని ఈ విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండి మేలైన విత్తనం ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఐటిసి కంపెనీ అగ్రనమిస్టు శిల్పారెడ్డి మాట్లాడుతూ.. తమ కంపెనీ ద్వారా దేశంలోని పంజాబ్, హర్యానా, గుజరాత్, కర్ణాటక మొదలగు రాష్ట్రాల్లో మేలైన విత్తనం మరియు టిష్యూ కల్చర్ విత్తనం రైతులకు అందించి అధిక దిగుబడులు సాధించుటకు సలహాలు, సూచనలు అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే తెలంగాణలో మొట్టమొదటిసారిగా జహీరాబాద్ ప్రాంతంలో తమ కంపెనీ యొక్క టిష్యూ కల్చర్ ఆలుగడ్డ విత్తనం, అదే విధంగా మేలైన మొదటి శ్రేణి మూల విత్తనం రైతులకు అందించి అధిక దిగుబడులు సాధించుట కోసం కృషి చేస్తున్నామని రైతులకు సూచించారు. మార్కెటింగ్ మేనేజర్ శ్రీని వాసమూర్తి మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఈ యొక్క విత్తనమే గాక చిప్స్ రకం విత్తనం మరియు ఫింగర్ చిప్స్ రకం విత్తనం రైతులకు అందించి బై బ్యాక్ అగ్రిమెంట్ ద్వారా ఆ ఉత్పత్తులను తమ కంపెనీ రైతుల నుంచి కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి కంపెనీ ప్రతినిధులు శిల్పారెడ్డి శ్రీనివా సమూర్తి రైతులు కృష్ణ, సంజీవరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, భద్రేశ్వర్, రాములు సలీం, రాజు, ఫెరోజ్, వెంకటేశం, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ కోసం సమన్వయ సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికారి సంఘం హైదరాబాద్ వారి ఆదేశాలతో ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇంచార్జ్ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మెన్ జి. సుదర్శన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులోని కాన్ఫరెన్స్ హాల్లో సీనియర్ న్యాయవాదులు ఇన్సూరెన్స్ స్టాండింగ్ న్యాయవాదులతో, క్లైమేట్ న్యాయవాదులతో ఈనెల 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కోసం మంగళవారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి జి. సుదర్శన్ మాట్లాడుతూ.. ఈనెల 9న నిర్వహించే లోక్ అదాలత్‌లో.. మోటర్ వాహన ప్రమాదం నష్టపరిహార కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరించి.. బాధితులకు ఎక్కువ నష్టపరిహారం అందేలా సహాయ సహకారాలు అందజేసి లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో సీనియర్ సివిల్ జడ్జ్ కం ఇంచార్జ్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం రాధాకృష్ణ చౌహాన్ బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కృష్ణ, ప్రభుత్వ తరపు న్యాయవాది నర్సింగ్‌రావు, సీనియర్ న్యాయవాదులు వీరారెడ్డి, హనుమంత్ రెడ్డి, బాల్‌రెడ్డి, రాంరెడ్డి, సత్యనారాయణ, గౌతమి ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సిల్ క్లైమేట్ న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.

సంగప్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విలేకర్లు



నవతెలంగాణ-కంగ్టి

బీజేపీ అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప పుట్టినరోజు సందర్భంగా ఖేడ్‌లోని ఆయన నివాసంలో కంగ్టి మండల విలేకరులు మర్యాదపూర్వకంగా కలిసి.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధి కారంలోకి వస్తుందన్నారు. జర్నలిస్టులకు అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

ఎడతెరిపిలేని వాన మత్తడి పోస్తున్న చెరువులు



నవతెలంగాణ-వెల్దుర్తి

గత రెండు రోజుల నుంచి ఎడ తెరిపిలేని వర్షానికి వాగులు వంకలు చెరువులో డ్యాములు నుంచి అలుగు పోస్తున్నాయి. మంగళవారం ఉదయం భారీగా వర్షం రావడంతో మరింత నీటిమట్టం పెరిగి గలగల శబ్దంతో అలుగు పోస్తున్నాయి అక్కడక్కడ చెరువులు తెగిపోయే ప్రమాదంలో ఉన్నాయి. వరి చేనులు వర్షం తాకిడికి చెల్లాచెదురు గా పడి ఉన్నాయి. పాత పెంకటిన్లు కొన్ని పాక్షికంగా కొన్ని పూర్తిగా కూలిపోయి ఉన్నాయి సంబంధిత అధికారులు ప్రజలకు అప్రమత్తుగా ఉండాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరో రెండు రోజుల వరకు ఇలాగనే కొనసాగుతుంటాయని పాత పెంకటీలలో ఉండరాదని తగు సూచనలు చేశారు. కొన్నిచోట్ల బ్రిడ్జి పైనుంచి నీళ్ల పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారాయి.

నర్సంపల్లి ఉపాధ్యాయుడిని సన్మానించిన కలెక్టర్



నవతెలంగాణ-నార్సింగి

అధ్యాపకుల దినోత్సవం సందర్భంగా జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయులను ఎన్నుకుని మెదక్ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా వారికి సన్మానించారు. మండలంలోని నర్సంపల్లి పెద్ద తాండాలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్య నేర్పే జెట్టి మల్లేశం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. మల్లేశంకు జిల్లా కలెక్టరేట్ భవనంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డిలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి బుచ్యా నాయక్, నార్సింగి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రామ కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

- విద్యార్థినిలతో స్వీపర్ పనులు చేయిస్తున్న వైనం
- అమలు కాని బాలకార్మిక చట్టాలు
- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి జగన్





నవతెలంగాణ- కొల్చారం

విద్య సంస్థల్లో స్వీపర్లు, స్కావెంజర్లు లేక విద్యార్థినిలు కార్మికులుగా మారాల్సిన దుస్థితి మండల కేంద్రం కొల్చారంలోని సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాలలో మంగళవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి జగన్ అక్కడికి వెళ్ళి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. అలాగే గురుకుల హాస్టల్లో చెత్తచెదారం తీసేయడానికి విద్యార్థులతోటి స్థానిక ప్రిన్సిపాల్ పనిచేయిస్తున్నారని ఇది చట్టవ్యతిరేకమన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే విద్యా వ్యవస్థ గందరగోళంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులతో పనిచేయించడం సిగ్గుచేటన్నారు. ఎంతో మంది విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి హాస్టల్లో చదువుతుంటే ఆదివారం సెలవు రోజుల్లో గుట్టు చప్పుడు కాకుండా విద్యార్థులతో పనిచేయించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పనిచేస్తున్న క్రమంలో విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. జిల్లాలో ఇలా చాలా చోట్ల జరుగుతున్నాయని జిల్లా విద్యాధికారులు తక్షణమే పాఠశాలలకు నోటీసులు జారీ చేయాలని, లేనియెడల కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

అసత్యపు ప్రచారాలు నమ్మొద్దు



నవతెలంగాణ-కౌడిపల్లి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న వార్తలు సోషల్ మీడియా యూట్యూబ్ లలో వస్తున్న అసత్యపు ప్రచారాలు నమ్మవద్దని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామాగౌడ్ తెలిపారు. మంగళవారం మండలంలోని సర్పంచులు ఎంపిటిసిలు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన మదన్ రెడ్డి పార్టీ మారడం అసాధ్యమని చివరి వరకు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సన్నిహితంగా ఉంటూ ఒక కుటుంబ సభ్యునిగా ఉండే మదన్ రెడ్డి పార్టీ మారటం జరగదన్నారు. సునీతా రెడ్డి వర్గం ఎమ్మెల్యే వర్గం అంటూ ప్రచారాలు చేసినప్పటికీ ఏ వర్గమైనా అసత్య ప్రచారాలు చేయటం మానుకోవాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలపై ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి గెలిపిస్తుందన్నారు. మూడవసారి ఎమ్మెల్యే మదన్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీని చీల్చే కుటిల రాజకీయాలు చేయటం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, వైసీపీ నవీన్ కుమార్ గుప్తా, యూత్ అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవ తెలంగాణ-టేక్మాల్

గ్రామాల్లో పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ హెచ్చరించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా లాంటి సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగే గ్రామానికి ఇచ్చిన అభివృద్ధి నిధులపై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లను డ్రైనేజీలను నిర్మించి గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రానున్న మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలున్నట్టు వాతావరణ శాఖ సూచనల మేరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో, పురాతన పెంకుటిల్లలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో అలాంటి వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అలాగే కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటు నిండిపోయి అలుగు పారుతున్నాయని అలాంటి చెరువుల కట్టలు పటిష్టంగా ఉన్నాయా లేదా అని తెలుసుకుంటూ అధికారులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ సూచించారు.



నవతెలంగాణ-నిజాంపేట : గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర మంతట భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు కుంటలు నిండుకుండలా నిండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చెరువులలోకి ఎవరు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. ప్రజలు తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. పాడు పడ్డ పాత ఇండ్లలో ఉండకూడదని, వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. మండలంలోని అన్ని చెరువులు మత్తడి పారుతున్నాయని, మత్తడి చూడడానికి వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సరదాల కోసం వెళ్లి తమ ప్రాణాలను పోగొట్టుకోవద్దని ఆయన సూచించారు.

నవతెలంగాణ-కొల్చారం : అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం ఎస్సై మహ్మద్ గౌస్ అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రమాద ఘంటికలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిపారుదల శాఖ అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారని అందుకోసం మంజీరా పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మోటార్ల రిపేరు చేసేటప్పుడు విద్యుత్ షాక్‌కు గురయ్యే అవకాశం ఉందని వర్షంలో ఎవ్వరు అక్కడికి వెళ్లరాదని సూచించారు. అలాగే చిన్నఘనపూర్ శివారు లోని ఏడుపాయల వనదుర్గా ప్రాజెక్టు వద్దకు పర్యాటకులు ఎవరు వెళ్లరాదని, పోతం శెట్టిపల్లి, కొంగోడు శివారులోని వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందన్నారు. అటువైపు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. అలాగే విద్యుత్ స్తంభాల వద్ద కరెంటు సరఫరా అయ్యే అవకాశం ఉందని ఎవరు విద్యుత్ స్తంభాలను పట్టుకోవద్దన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న నివాస గృహాల్లో ఉండకూడదన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని కోరారు.



7వ అంగన్‌వాడి కేంద్రంలో టీచర్స్‌డే వేడుకలు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని తూప్రాన్. మనోహరాబాద్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా జరిపారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని 7వ అంగన్‌వాడి కేంద్రంలో టీచర్ ఇందిర చిన్న పిల్లలకు ఉపాధ్యాయుల విషిష్టతను అర్ధమయ్యే విధంగా తెలిపారు. విద్యార్థుల చేత ఉపాధ్యాయుల వేషాధారణ చేయించి చదువును బోధించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కేంద్రం ఆయాతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.

రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే మదన్ రెడ్డి పూజలు



నవతెలంగాణ-కౌడిపల్లి

వర్షాలు సమృద్ధిగా కురిసినప్పుడే రైతులు పంటలు బాగా పండించి సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి కోరారు. మంగళవారం కౌడిపల్లిలోని పెద్ద చెరువు నిండి పొర్లడంతో ఎమ్మెల్యే మదన్ రెడ్డి చెరువులో ప్రత్యేక పూజలు చేశారు. 36 సంవత్సరాల తర్వాత పెద్ద చెరువు అలుగుపారడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్‌కు కేసీఆర్ వచ్చినప్పుడు కాన్వాయ్‌లో వెళుతూ కౌడిపల్లి చెరువును చూసి ఇంకా నిండలేదా అని ఎమ్మెల్యేను అడగగా నిండలేదని చెప్పారు. వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేసి చెరువులో నీరు వచ్చేలా చూడాలని తెలియజేశారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి యాదగిరిగుట్టలో పూజల అనంతరం చెరువులోకి వచ్చి పూజలు నిర్వహించారు. కౌడిపల్లి మండలంపై అభిమానంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అడగగానే కౌడిపల్లికి డిగ్రీ కాలేజీని మంజూరు చేయడం సంతోషకరమన్నారు. బి ఎ సి బి సి ఎస్ లో 60 సీట్లు, బిఎస్సిలో 60 సీట్లు, ఫిజికల్ సైన్స్‌లో 60 సీట్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు మెదక్ నర్సాపూర్ సంగారెడ్డి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందన్న విషయంతో కౌడిపల్లిలో దూరభారం తగ్గించాలని ఉద్దేశంతో డిగ్రీ కళాశాల మంజూరు చేయించడం జరిగిందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం డిగ్రీ కాలేజీకి బిల్డింగ్ లేనందున మరో రెండు రోజుల్లో ఎమ్మెల్యే బిల్డింగ్‌లోనే కళాశాల ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, వైసిపి నవీన్ కుమార్ గుప్తా, ఎంపీటీసీ, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నారు.

నిజాంపేట జెడ్పీటీసీకి శస్త్ర చికిత్స



నవతెలంగాణ - నిజాంపేట

బీజేపీ చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో గాయపడిన జెడ్పీటీసీ పంజావిజయ్ కుమార్‌కు తప్పనిసరి పరిస్థితిలో మంగళవారం వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ మాట్లాడుతు, ఇలాంటి గాయాలు తన రాజిలేని పోరాటాన్ని ఆపలేవన్నారు. మెదక్ అభివృద్ధికి బీజేపీ ఎప్పుడూ కట్టుబడి ఉందన్నారు. మెదక్ అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమన్నారు. వచ్చె ఎన్నికలలో మెదక్ ఖిల్లాపై కాషాయ ధ్వజాన్ని ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పంజా విజయ్ కుమార్ త్వరగా కొలుకోని, ప్రజా సమస్యలపైనా పోరాడాలని బీజేపీ కార్యకర్తలు, ప్రజలు కోరుకుంటున్నారు.

నార్సింగిలో వేడెక్కుతున్న రాజకీయాలు

నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో మండలంలో రాజకీయాలు రోజు రోజుకు ఊపందుకుంటున్నాయి. మండలంలో మొత్తం 9 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. నార్సింగి మేజర్ గ్రామ పంచాయితీ సహా నర్సంపల్లి, పెద్ద తాండా, భీం రావ్ పల్లి, వల్లూరులు దుబ్బాక నియోజకవర్గంలోకి రాగా, సంఖాపూర్, సంఖాపూర్ తాండా, జప్తి శివనూర్, శేరిపల్లి గ్రామ పంచాయితీలు మెదక్ నియోజక వర్గానికి చెందుతాయి.. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు కొన్ని చోట్ల మినహా దాదాపుగా పూర్తి అయ్యాయి. ఇటీవల పెద్ద తాండా, చిన్న తాండా, జెంలా తాండాల రోడ్లకు 3కోట్ల వరకు మంజూరు చేశారు. మీర్జాపల్లి నుంచి మండలం మీదుగా సుతారి పల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మిషన్ కాకతీయ పనులు జరిగాయి. మిషన్ భగీరథ పథకంలో భాగంగా త్రాగు నీరు, వీధి దీపాలు (కొన్ని చోట్ల వెలగడం లేవు) ఇలా చాలానే జరిగాయి. మండల కేంద్రం విషయానికి వస్తె గ్రామ ప్రధాన రహదారి తో పాటు అన్ని వార్డులలో దాదాపు 90 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయి. మిషన్ భగీరథతో నీటి ఎద్దడి తీరింది. మన ఊరు మన బడి పథకంలో ఉన్నత పాఠశాలలో పనులు జరుగుతుండగా, ప్రాథమిక పాఠశాల నూతన భవనం నిర్మాణం జరుగుతుంది. అన్ని కుల సంఘాల భవనాలు, మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు జరగగా, కొన్ని జరుగుతున్నాయి. ఏ ప్రభుత్వ హయాంలో జరగని అభివృధి ఇప్పుడు మండలంలో కనిపిస్తుంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే ఉండడంతో అభివృధి పనులు మేము చేసామంటే మేము చేశామని ఎవరికి వారు చెప్పుకుంటున్నారు. ఏదేమైనా మండలంలో అభివృద్ధి పనులు జరిగినందుకు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అయోమయంలో పార్టీల కార్యకర్తలు

ఇక మండలంలోని రాజకీయాల విషయానికి వస్తె అటు మెదక్ నియోజక వర్గంలోనీ సిట్టింగ్ ఎమ్మెల్యే గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ గొర్రెల పంపిణీ, దళిత బంధు, నూతన రోడ్లు, కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తూ దూసుకుపోతున్నారు. మైనంపల్లి రోహిత్ బీఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి స్వంత ఖర్చుతో అనేక అభివృద్ధి పనులు చేశారు. అనాథ పిల్లలకు, బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తూ, గ్రామాల్లో బోర్లు వేయించారు, ఇటీవల జప్తి శివనూర్‌లో త్రాగు నీరు కొరకు ఆర్ఓ ఫిల్టర్‌ను అమర్చి ప్రారంభోత్సవం చేశారు. తనకంటూ ఒక గుర్తింపును, క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. తీరా బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పద్మా దేవేందర్ రెడ్డికే అవకాశం ఇవ్వగా, ఆయన పయనం ఎటు వైపో తెల్చుకాలేదు. కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మ్యాడం బాలకృష్ణలు మెదక్ నియోజక వర్గం నుంచి పోటీ చేయడానికి ఆసక్తితో ఉన్నారు. ఇప్పటికే ఇరువురు నియోజక వర్గంలో పర్యటిస్తూ బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తూ, పెన్షన్‌ల పెంపు, రుణ మాఫీ , ఇందిరమ్మ ఇళ్ల కొరకు రూ.5 లక్షలు లాంటి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోతో ప్రజలకు చేరువ కావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పేర్లు ప్రకటించక పోవడంతో టికెట్ ఎవ్వరికీ వస్తుందో తెలియక వారి అనుయాయులు కాస్త అయోమయంలో పడ్డారు.

యువకులను ఆకట్టుకునే ప్రయత్నం ముమ్మరం

దుబ్బాక నియోజకవర్గం గ్రామాల విషయానికి వస్తె ఇటు మెదక్ ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి చాలా కాలం నుంచే ఆయన ఈ సారి ఎన్నికలలో ఎంపీగా కాకుండా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని వినిపిస్తున్న వార్తలను నిజం చేస్తూ ప్రభాకర్ రెడ్డికే పార్టీ దుబ్బాక నియోజకవర్గ టికెట్ అందించింది. మధ్యలో దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి భార్య సోలిపేట సుజాత, కుమారుడు సోలిపేట సతీష్ పేర్లు వినిపించినప్పటికీ కొత్త ప్రభాకర్ రెడ్డికే టికెట్ దక్కింది. పేరు ప్రకటించక ముందు నుంచే ఎంపీ నియోజక వర్గంపై ప్రత్యేక నిఘా ఉంచి అభివృధి పనులు చేస్తూ నియోజక వర్గ ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రభాకర్ రెడ్డి అంత కాకున్నా గ్రామాలలో పర్యటిస్తూ తన పని తాను చేస్తూ యువతను ఆకట్టుకునే పనిలో పడ్డారు.

కాంగ్రెస్ నుంచి పోటీ చేసేది ఎవరు?

కాంగ్రెస్ పార్టీ నుంచి 2018 లో మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డిని దుబ్బాక నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఏకైక అభ్యర్థి అనుకుంటున్న తరుణంలో ఆయనకు పోటీగా కత్తి కార్తీక గౌడ్ తానుకూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పోరులో ఉన్నానని నియోజక వర్గంలో మెరుపు పర్యటనలు చేస్తూ బాధితులకు ఆర్థిక సహాయం చేస్తూ, ఆడ పిల్ల బరువు కాదు అంటూ ఇటీవల జన్మించిన ఆడ పిల్లల పేరిట పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ బాండ్లు అందజేస్తూ గ్రామాలను చుట్టేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి వర్గం, కార్తీక గౌడ్ వర్గంగా రెండు వర్గాలుగా విడిపోయారు. మరి కొంత మంది ఎటు పోవాలో టికెట్ ఎవరికి వస్తుందో తెలియక అయోమయంలో పడ్డారు.

ఎవరు ఎటో, అంతా అయోమయం

ఇటీవల మండలంలో ఒక ఆసక్తికర ఘటన జరిగింది. పెద్ద తాండా నుంచి పెద్ద ఎత్తున యువకులు బీజేపీలో చేరారు, ఏమీ జరిగిందోగాని ఎంపీ సమక్షంలో మళ్లీ తిరిగి బీఆర్ఎస్ పార్టీ గూటికి చేరిపోయారు. ఈ సందర్భంగా ఆ యువకులు శివాజీ విగ్రహం కొరకు నిధులు అడిగేందుకు వెళితే బీజేపీ కండువాలు కప్పారని, తాము ఎప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటామనడం మండల ప్రజలను ఆలోచింప చేసింది.

మొత్తం మీద ఎన్నికలకు ఇంకా సమయం మిగిలి వుండగానే మండలంలో రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షంలో నిలుస్తారో, విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

నిధుల మంజూరిపై హర్షం



నవ తెలంగాణ-టేక్మాల్

మెదక్ సభలో సీఎం కేసీఆర్ ప్రకటించినట్లుగానే గ్రామ పంచాయతీలకు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల టేక్మాల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి హర్షం ప్రకటించారు. ఈ జీవో వల్ల మండలంలోని 29 గ్రామపంచాయతీలకు లబ్ధి చేకూరనుందన్నారు. ఈ నిధులతో గ్రామాలలో అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నిధుల మంజూరికి కృషి చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ కండక్టర్ మృతి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనాపూర్ మండల కేంద్రంలోని మెదక్-బోధన్ ప్రధాన రహదారిపై టీ టైం వద్ద సోమవారం అర్ధరాత్రి రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందారు. హవేలి ఘనాపూర్ ఏఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన చాకలి అంజయ్య (53) మెదక్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు నిర్వహించి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో సోమవారం రాత్రి మెదక్ నుంచి నాగపూర్ వెళ్తున్న క్రమంలో టీ టైం వద్ద సర్ధన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన బైకుపై మెదక్‌కు వస్తూ ఢీకొట్టాడు. ఈ ఘటనలో అంజయ్యకు తీవ్ర గాయాలు కావడంతో మెదక్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ అంజయ్య మృతి చెందాడు. మృతుని కుమారుడు సంతోష్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు. మెదక్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. నాగపూర్ గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి.

వానల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నంగునూరు

వానల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపీపీ జాప జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అక్కెనపల్లి, దర్గపల్లి వాగుల్లో భారీ వర్షాల నేపథ్యంలో గత మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు నంగునూరు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. రాగల రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ కాలువలు చెరువులు, వాగులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు, పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకూడదని చెప్పారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే రాజగోపాల్ పేట పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నంగునూరు మండలం దర్గపల్లి వాగు భారీ వర్షాల పడటం వల్ల తాత్కాలికంగా వేసిన రోడ్డుపై వర్షపు నీరు ప్రవహిస్తున్నందున చిన్నకోడూరు మండలానికి వెళ్ళే వారు రాకూడదని తెలిపారు. ఈ రోడ్డును తాత్కాలికంగా మూసివేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగిందన్నారు.

5వేల టీచర్ పోస్టుల భర్తీ సిగ్గుచేటు



నవ తెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి సాక్షాత్తు అసెంబ్లీలో 13 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి , రెండు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని హడావుడిగా కేవలం 5 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం సిగ్గుచేటని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అజ్మత్ అన్నారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్ ఆదేశాల మేరకు ముస్తాబద్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో సారి నిరోద్యోగులను ఈ ప్రభుత్వం మోసం చేస్తున్నారన్నారు. టెట్ పరీక్షకు సుమారు 3 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6000 పాఠశాలలో కేవలం ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్న దుస్థితి మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని, అయినా టీచర్ పోస్టుల భర్తీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అజ్మత్ అలీ, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి ప్రతాప్, నాయకులు ఆఫ్రోజ్, నవీన్, మురళి, ప్రణయ్, హరీష్, సురేష్, రాజేష్, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



నవ తెలంగాణ-గజ్వేల్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ పోరాడి సాధించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికే ఓటరు జాబితా ప్రకటించినందున ఓటరు జాబితాలో తమ పేర్లు చూసుకొవాలన్నారు. ఫారం 8 నింపి సవరణ చేసుకునే అవకాశం ఉందన్నారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం 6 నింపి ఓటు హక్కు ను నమోదు చేసుకొవాలని కోరారు. ఓటర్ వెబ్‌సైట్, ఓటర్ హెల్ప్ మొబైల్ యాప్ ద్వారా ఓటు ను నమోదు చేసుకొవాలన్నారు.ఎదైన వివరాలకు, సందేహలకు ఎన్నికల కమిషన్ టోల్ ఫ్రి నెంబర్ 1950లో సంప్రదించాలని శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు పాల్గొన్నారు.

బీసీలకు పెద్ద పీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం



నవ తెలంగాణ-గజ్వేల్

బీసీలకు కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు, కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు ర్యాగాళ్ల దుర్గయ్యలు అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కులాలు గుర్తుకు వస్తాయి, వ్యక్తిగత రాజకీయ లబ్ధి పొందడం కోసం కొంతమంది వ్యక్తులు నిన్న మొన్నటి వరకు పదవులు అనుభవించి వాళ్లే బిసి లతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నారన్నారు. పదవులలో ఉన్నప్పుడు వారికీ బీసీలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పదవులు ఐపోగానే నాయకులకు ప్రేమ పుట్టుకొస్తుందని అన్నారు. రాజకీయంగా కొంతమంది లబ్ధి పొందడానికి మాత్రమే చేస్తున్న కుట్ర ఇది వారికి రాజకీయ పదవులు మళ్ళీ రాలేదని ఇవన్నీ చేస్తున్నారని బీసీలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. ఇన్ని రోజులు పదవులు అనుభవించినవాళ్ళు బీసీల కోసం ఎం చేశారో చెప్పాలని అన్నారు. బీసీల ఆర్థికాభివృద్ధి కోసం కేసీఆర్ కంకణ బద్ధులై పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, మేకల కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మత్పల్లి సర్పంచ్ బచ్చలి మహిపాల్, మంగోల్ సర్పంచ్ కిరణ్, దర్గా సర్పంచ్ శ్రీనివాస్, బొబ్బాయిపల్లి సర్పంచ్ కొళ శ్రీనివాస్, కుకునూరు పల్లి ఎంపీటీసీ భూములు గౌడ్, రామచంద్ర పూర్ సర్పంచ్ కనకయ్య, రాయవరం సర్పంచ్ కనకారాజు, తుమ్మల కనకయ్య ఎంపీటీసీ, సాయిని మహేష్,మాజీ కో ఆప్షన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు ఉమర్,కె. రాజు, నర్సింహులు గౌడ్, కృష్ణ గౌడ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు..

ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ముంద్రాతీ కృష్ణ



నవ తెలంగాణ -గజ్వేల్

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 3వ తేదిన జరిగిన ఎం అర్ పి స్, అనుబంధ సంఘాల అత్యావసర సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా కోడకండ్ల గ్రామానికి చెందిన ముంద్రాతీ కృష్ణ మాదిగ నియమితులయ్యారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా ఇంఛార్జి మల్లిగరి యాదగిరి, కో ఇంచార్జిలు బొజ్జ సైదులు, మైసా రాములు మాదిగ అధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ముంద్రా తీ కృష్ణ మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు ఇచ్చిన మంద కృష్ణ మాదిగకు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జిల్లాలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తూ నూతన విద్యార్థి ,యువకులను ఉద్యమంలో భాగస్వాములను చేస్తానన్నారు.

కరాటే పోటీల్లో ఆల్ఫా ఒమేగా స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ-గజ్వేల్

రాజస్థాన్ జైపూర్‌లో ఖేల్ కరాటే అసోసియేషన్ వారు జాతీయ స్థాయి కరాటే పోటీలను నిర్వహించనున్నారు. ఈ కరాటే పోటీలకు గజ్వేల్ మండలంలోని కొడకండ్ల గ్రామానికి చెందిన, ఆల్ఫా ఒమేగా స్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. వారు 7వ తరగతి చదు వుతున్న యమ్ డి రెహాన్ 5వ తరగతి చదువుతున్న యమ్ డి అఫ్రోజ్ వీరు 8 నుంచి 11వ తేదిలలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వీరికి ఆల్ఫా ఒమేగా స్కూల్ కరస్పాం డెంట్ జి. ప్రేమ్ బాబు , ప్రిన్సిపాల్ శ్రీలత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రేమ్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభను కనబరచాలని వివరించారు. ఆల్ఫా ఒమేగా స్కూల్ కరాటే కోచ్ అయిన కరాటే సిద్ధిపేట డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎస్ నరేష్‌ను కూడా అభినందించారు.

మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం మూడో వార్డు తూర్పు గుంటూరు పల్లి కాలని పేద కుటుంబానికి చెందిన వల్ల తులసమ్మ(60)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. ఈ విషయాన్ని ఆ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్సీ స్పందించి దహన సంస్కారాలకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని ఫ్లోర్ లీడర్ ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేశారు. అంతకుముందు ఫ్లోర్ లీడర్ మృతరాలి భౌతికకాయనికి చంటి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా పేద కుటుంబంలో మృతి చెందిన వారి అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్మా గింజలతో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రం



నవతెలంగాణ-గజ్వేల్

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రాన్ని రాజ్మా గింజలతో 5 అడు గుల చిత్రాన్ని పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు అద్భుతంగా చిత్రించారు. రామకోటి కార్యాలయంలో మంగళవారం చిత్రాన్ని ఆవిష్కరించి ఘన నివాలు అర్పించారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ గురులో "గు" అంటే చీకటి, "రు" అంటే పోగొట్టేది. అంటే మనలోని అజ్ఞానాన్ని తొలగించేవారు గురు లేదా గురువు అని అర్థమన్నారు. చీమను చూసి క్రమ శిక్షణ, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదల నేర్చుకో, ఉపాధ్యాయున్ని చూసి సుగుణాలు నేర్చుకో అని రాధాకృష్ణ మాటలు మర్చిపోలేనివన్నారు.

రాఖీ పౌర్ణమి విజేతలు వీరే..

నవ తెలంగాణ-సిద్దిపేట

రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసినందుకుగాను లక్కీ డ్రా లో మొదటి బహుమతి రూ 25 వేలు రామక్కపేట గ్రామానికి చెందిన బాలమణి, రెండో బహుమతి రూ 15 వేలు కొమురవెల్లి గ్రామానికి చెందిన కల్పనలు గెలుచుకున్నట్లు సిద్దిపేట డిపో మేనేజర్ వై. సుఖేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గెలుపొందిన వారు 8న హైదరాబాదులోని మహాత్మా గాంధీ బస్టాండ్‌లో మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా అందుకుంటారని, గెలుపొందిన వారు హైదరాబాద్‌కు రావాలని సూచించారు. ఆర్టీసీ బస్సులోనే సుఖవంతమైన, విలాసవంతమైన, క్షేమంగా ప్రయాణం లభిస్తుందన్నారు.



అలయన్స్ పలు సేవ కార్యక్రమాలు

నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ సిద్దిపేట జిల్లాలోని క్లబ్ల సహకారంతో నిరుపేదల పెళ్లిళ్లకు చేయూతనివ్వడం, తమ వంతుగా సహకారం అందించినట్లు గవర్నర్ సోమవనజ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రియాంకకు స్నేహ క్లబ్ అధ్యక్షులు సూర్యనారాయణ పుస్తె, మట్టెలు,పెళ్లి చీరే, స్టీల్ సామాగ్రి, దీక్షత పెళ్లి నిమిత్తం స్నేహ క్లబ్ సభ్యుల నుంచి బియ్యం బస్తా, పోకల సూర్యం నుంచి స్టీల్ సామాగ్రి, పెళ్లి చీరే, సాయి మాత క్లబ్, సాయి గాయత్రి క్లబ్‌ల సహకారంతో చెంబు, తాంబాలను, మంగళహారతి, పెళ్లి చీర, వెంకటేశ్వర చారి కుమారుని పెళ్లి నిమిత్తం శ్రీకృష్ణ క్లబ్, మిత్ర క్లబ్‌ల సహకారంతో సుమారు రూ.5 వేల విలువ గల కిరాణ సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, వైకుంఠం, ఫాస్ట్ గవర్నర్ రాజేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రం పెద్దమ్మ గడ్డలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న దొమ్మాట భాగ్యలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం పట్ల చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి అభినందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె అయిలయ్య, జి. బాపు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో వృద్ధురాలికి చేయూత

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

నిరుపేద కుటుంబాలకు లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో చేయూతను అందించడం జరుగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణం 9వ వార్డ్‌లో నిరుపేద వృద్ధురాలు మస్కూరి బుచ్చమ్మకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరుపేద వృద్ధురాలి దీన గాథ స్థానిక జర్నలిస్ట్ స్వామి వెలుగులోకి తీసుకు రావడంతో ప్రసార మాధ్యమాల ద్వారా విషయం తెలుసుకున్నామన్నారు. రూ.2 వేల నగదుతో పాటు నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. బుచ్చవ్వకు తక్షణ సహాయంగా చిన్న సహాయం చేయడం జరిగిందన్నారు. స్థానిక నాయకుడు నీరుడి స్వామి మాట్లాడుతూ నిరుపేద ముసలవ్వకు కష్టం వచ్చిందని తెలిసి తక్షణమే అండగా నిలిచారన్నారు. చేయుతనందించిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ప్రభుత్వం నిరుపేద మహిళకు వెంటనే డబుల్ బెడ్ రూం వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ, నాగేందర్, ఎల్లం రాజు, గుడాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని యాదవ మహాసభ మర్కుక్ మండలాధ్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, అమూల్యమైనదని ఓటు నమోదుతో పాటు ఓటు విలువ తెలుసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఓటర్ లీస్టులో పేరు నమోదు చేసుకోవడానికి మీసేవ ద్వారా గాని, నెట్ సెంటర్ల ద్వారా గానీ, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా గాని అప్లై చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని యువతీ యువకులు సెప్టెంబర్ 19 వరకు ఉన్న ఓటరు నమోదు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు








నవతెలంగాణ-తొగుట

అందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువులను పూజించడం ఎంతో ఉన్నతమైనదని ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ యాదవ రెడ్డిలు అన్నారు. మంగళవారం ఎంఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పే గురువులు వారి వృత్తి ఉన్నతమైనదని పేర్కొన్నారు. నాయకులుగా, ఉద్యోగులుగా ఎదిగిన తరువాత విద్య నేర్పిన గురువులను జ్ఞాపకం చేసుకొంటే ఉపాధ్యాయులు సంతోష పడతారన్నారు. కాన్గల్ ప్రధానోపాధ్యాయులు కత్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎం. బుమయ్య, జె.విజయ భాస్కర్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట, ఎల్.బిక్షపతి ఉన్నత పాఠశాల గుడికం దుల, వై.సుజాత ఉన్నత పాఠశాల ఘనపూర్,ఎం. రామ చంద్రయ్య యుపిఎస్ గోవర్ధ నగిరి,వి. స్వర్ణలత కేజీబీవీ తొగుట,హెచ్.నరసిం హా రావు ఉన్నత పాఠశాల వెంక టరావపేట, గాజుల సతీష్ యుపిఎస్ పల్లెపహాడ్, లచ్చు గారి కనకా రెడ్డి యుపిఎస్ లింగాపూర్, రచ్చ రామ్మోహన్ యుపిఎస్ జప్తిలింగారెడ్డిపల్లి, ఏ.నరసింహారెడ్డి పిఎస్ కా న్గల్,బి.విద్య పిఎస్ తుక్కాపూర్ ఎక్స్ రోడ్, నల్ల.సుమలత యుపిఎస్ తుక్కాపూర్,బి. శ్రీలత యుపిఎస్ పెద్ద మాసాన్ పల్లి, బి.బాలకృష్ణ పిఎస్ వెంకట్రావుపేట,వి.శ్రీధర్ యుపిఎస్ లింగా పూర్,తుపాకుల కిరణ్ కుమార్ యుపిఎస్ జప్తి లింగారెడ్డిపల్లి, కామిని రఘు పిఎస్ కాన్గల్, పోలీస్ యాదగిరి ఉన్నత పాఠశాల కాన్గల్, జి.శ్రీనివాస్ రెడ్డి ఉన్నత పాఠశాల తొగుట,ఎమ్.బాలకృష్ణ ఉన్నత పాఠశాల తొగుట కాంప్లెక్స్,మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన, సిఆర్పిగా ఎంపి కైన మిత్రులందరికీ పిఆర్టియు మండల శాఖ పక్షాన అధ్యక్షులు పి. రామచంద్రా రెడ్డి, ప్రధాన కార్య దర్శి ఎల్.కనకరెడ్డిలు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్,ఎస్టియు, టియుపీఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

నైతిక విలువలను కాపాడే బాధ్యత ఉపాధ్యాయులదేనని ప్రిన్సిపాల్ జి.సర్వేశర్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్. ఎస్, ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సర్వేశర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఉద్యోగి మాత్రమే కాదని, సమాజ నిర్మాత అని తెలిపారు. మంచి ఉపాధ్యాయుడు ఒక సామాజిక వైద్యుడు అని, అధ్యాపక వృత్తి నుంచి భారత రాష్ట్రపతిగా ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉపాధ్యాయ లోకానికి స్ఫూర్తి దాతగా సర్వేపల్లి నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు, ఎన్.ఎస్. ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ మధు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని నంగునూరు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి అన్నారు. మంగళవారం నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నంగునూరు ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి మండల విద్యాధికారి దేశి రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయునికి ఎనలేని గౌరవం ఉంటుందన్నారు. నేటి ఉపాధ్యాయులు సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

గురుపూజోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందానికి స్థానిక సర్పంచ్ అప్ప వారు శ్రీనివాస్ శాలువతో సన్మానం చేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు అన్నారు. ప్రపంచంలో అన్ని స్థానాల కన్నా ప్రథమంగా ఇద్దరిని బోధించే వారికి నాటి నుంచి నేటి వరకు గురువు పాత్ర ఏమాత్రం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే మహిళ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణ ఫోటోను పూల మాలతో సత్కరించారు. డిగ్రీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. ఈ వేడుకల్లో కళాశాల ప్రధానాచార్యులు గడ్డం భాస్కర్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోవింద రావు, సీనియర్ అధ్యాపకులు రాధ రాణి, బోధకులు తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తి పొలాలు బాగున్నాయి



నవతెలంగాణ-మర్కుక్

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసిన రైతుల పొలాలు చాల బాగున్నాయని, ఈ పద్ధతిలో దిగుబడులు గణనీయంగా పెరుగుతున్నాయని కేంద్ర పత్తి పరిశోధన కేంద్రం డైరెక్టర్ డా. వై.జి ప్రసాద్, ఇ.సి.ఏ.ర్ ఆటారి డిప్యూటీ డైరెక్టర్ డా. ఎ.అర్.రెడ్డి, శాస్త్రవేత్తల బృందం తెలిపారు. మంగళవారం పాముల పర్తి, మర్కుక్, నర్సన్నపేట, ఎర్రవల్లి గ్రామాలలో ఈ పద్ధతిలో సాగు చేసిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మర్కుక్ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పద్ధతిలో సాగు చేస్తున్న రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎకరానికి రూ.6000 లను వారి ఖాతాలలో వేస్తుందని తెలియజేశారు. పత్తి శాస్త్రవేత్త డా. వై.జి ప్రసాద్ మాట్లాడుతూ ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు, పూత తొందరగా, 20 నుంచి 30 వరకు వస్తున్నాయన్నారు. మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ పద్ధతి సాగు చేస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని డా. రామ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, మండల వ్యవసాయధికారి టి.నాగేందర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్తడా. రవి, రాశి కంపెనీ ప్రతినిధులు నవీన్‌రావు, నూజివీడు ప్రతినిధులు నర్సిహ్మారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రైతు గణేష్, రైతులు తదితరులున్నారు.

పలు వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. 31వ వార్డులో బాల హనుమాన్ దేవాయలం వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఛాంబర్‌లో చెత్త తట్టుకొని నీరు నిలిచిపోవడం గమనించిన కమిషనర్ వెంటనే యుజిడి సిబ్బందిని సంబంధిత స్థలానికి పిలిపించి ఛాంబర్‌లో చెత్తను తొలగింపచేశారు. వర్షం కారణంగా ఎక్కడ నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని టెలి కాన్ఫరెన్స్ ద్వారా శానిటరీ ఇన్స్‌పెక్టర్, జవాన్‌లకు ఆదేశాలు జారీ చేశారు. మెయిన్ రోడ్డు ఫుట్ పాత్ పక్కన గల చుట్ డ్రైన్‌లలో చెత్త లేకుండా నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఋతు ప్రేమ యాప్‌లో వివరాలను నమోదు చేయాలి..

కమిషనర్ సంపత్ కుమార్ మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మహిళల నెలసరి ఆరోగ్యంతో పాటు, హానికర చెత్త నివారణ కోసం మంత్రి హరీశ్ రావు ఎక్కడా లేని విధంగా తీసుకువచ్చిన కార్యక్రమం ఋతు ప్రేమ అని, ఈ కార్యక్రమంలో భాగంగా మెన్ స్ట్రువల్ కప్స్, క్లాత్ ప్యాడ్‌ల వాడకంపై ఆసక్తి ఉన్నవారి వివరాలను ఇదివరకే సేకరించామని, వారి వివరాలను పొందుపరచాలన్న ఉద్దేశ్యంతో అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రోత్సాహంతో ఋతు ప్రేమ యాప్ తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. వారి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో మెప్మా సిబ్బంది హనుమంత్ రెడ్డి, సాయి కృష్ణ, మాధవి, సిఓ, ఆర్‌పిలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ప్రజలు నిత్యం వాడుకునే నిత్యావసర సరుకుల ధరలను కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచి ప్రజల పైన బారాలు మోపుతున్నదని వెంటనే నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఐ(ఎం) సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చొప్పరి రవి కుమార్ మాట్లాడుతూ నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా కార్పొరేటు భూస్వామ్య విధానాలను అమలు చేస్తూ నూటికి 90 శాతంగా ఉన్న పేద మధ్యతరగతి కార్మిక కర్షక వర్గాల ప్రజల అవసరాలను సంక్షేమాన్ని పూర్తిగా మరిచిపోయిందన్నారు. దేశంలోని బడా కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని కార్మికులను నూతన కార్మిక చట్టాల పేరుతో పాత చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు కోడ్లను ప్రవేశపెట్టి కార్మికుల పనిగంటలు పెంచి కనీస వేతనాలను అమలు చేయకుండా వ్యవహరిస్తున్నదని దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని సేవా రంగ సంస్థలన్నీటిని బడా కార్పొరేట్లకు అప్పజెప్పి ప్రజల మీద అనేక భారాలు మోపుతున్నారని విద్యా వైద్యం ప్రైవేటు పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడం వల్ల పేదలకు విద్యా వైద్యం దూరమైందన్నారు. విద్యుత్తు ప్రైవేటీకరణతో రైతుల బోరుబావిలకు మీటర్లు బిగించాలని రైతులను వ్యవసాయం నుంచి దూరం చేయాలని కుట్రలు పన్నుతూ రైతులు పండించే ధాన్యాన్ని అమ్ముకోకుండా మార్కెట్లను లేకుండా చేస్తూ మద్దతు ధరను అమలు చేయడం లేదన్నారు. గతంలో 14 రకాల నిత్యవసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందించేదని ఈ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ను ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీనపరిచిందని, నిరుద్యోగం దేశంలో రోజురోజుకు పెరుగుతుందని ఆకలి చావులు పెరిగి పోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మైనార్టీ ప్రజలైన క్రైస్తవులు, ముస్లింలు, గిరిజనులు, మహిళలపై మారణ హెూమం సృష్టిస్తుందన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న మారణ హెూమాన్ని ప్రోత్సహిస్తుంది తప్ప నిలిపివేయడానికి ఏ చర్యలు తీసుకోవడం లేదన్నారు. మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ నిర్వహించే పోరాటాల్లో పీడిత ప్రజలంతా ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు సింగిరెడ్డి నవీన, నాయకులు మామిడాల కనకయ్య,కొండం సంజీవ్ కుమార్, లక్ష్మి, చంద్రం, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్, రామక్కపేట పీహెచ్‌సీల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, కానీ ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ. 18 వేలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. టీబీ, లెప్రసి, కంటి వెలుగు సంబంధించిన తదితర పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని అదనపు పనులను రద్దు చేయాలని 2021 సంవత్సరంలో ఆరు నెలలు పెండింగ్లో ఉన్న పిఆర్సి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, భారతి, శ్యామల, శోభ, చంద్రకళ, సంతోష, అనిత, లత, వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి అమ్మవారి గుడికి విరాళం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి మహంకాళి అమ్మవారి గుడికి అక్కెనపల్లి, సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి రూ.3,016 లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహంకాళి అమ్మవారి గుడికి తన వంతు సహాయంగా విరాళాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. తిమ్మాయిపల్లి రెడ్డి సం ఘం అధ్యక్షుడు చల్లారం రాజశేఖర్ రెడ్డి, సభ్యులు భూమిరెడ్డి, దామోదర్‌రెడ్డి, గాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

- బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- రౌండ్ టేబుల్ సమావేశం పలు తీర్మానాలు




నవతెలంగాణ-గజ్వేల్

చట్టసభల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు గాడి పల్లి భాస్కర్, కామల్ల ఐలయ్య, మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, మాజీ జెడ్పిటిసి గుంటుక మల్లేశం, వర్గల్ జడ్పిటిసి బాలమల్లు యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రజ్ఞా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బీసీ కులాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని వారు మండిపడ్డారు. ఓట్లు బీసీలవి సీట్లు అన్ని అగ్రవర్ణాలు కైవాసం చేసుకుంటున్నారని వారు ఆవేదన చెందారు. బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలు రాజమౌళితున్నారని బీసీలను అట్టడుగు నెట్టివేస్తున్నారని వారు ఆవేదన చెందారు. బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ఇంతమంది బీసీలు హాజరు కావడం బీసీల్లో అన్యాయం జరుగుతుందని అగ్రవర్ణాల ఆది నాయకులు ఆలోచించాలని వారు కోరారు. అనాదిగా బీసీలకు అన్ని రాజకీయ పార్టీల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు ఆవేదన చెందారు. ఎన్నికల ముందే బీసీలు గుర్తుకు చేసుకొని ఓట్లు వేయించుకున్న తర్వాత గద్దెకు ఎక్కుతున్నారని ఆ తర్వాత బీసీలను తొక్కి పారేస్తున్నారని వారు మండిపడ్డారు. రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ గర్జనను గజ్వేల్‌లో భారీ ఎత్తున నిర్వహిస్తామని వారు తెలిపారు. వచ్చే అన్ని ఎన్నికల్లో బీసీల సత్తా చూపించాలన్నారు. ఇక నుంచి బీసీ లకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బీసీ నినాదం ఉవ్వెత్తున లేస్తుందని వారు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాల్లో బీసీల కమిటీలు పూర్తి దశకు వస్తున్నాయని వారు పేర్కొన్నారు. గజ్వేల్లో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక సభ్యులు గుంటుక శ్రీనివాస్, నర్సింగారావు, నర్సింలు, రామచంద్ర చారి, యాదగిరి, కన్న యాదవ్, గాడి పల్లి శ్రీనివాస్, రొట్టెల శ్రీనివాస్, మురళి, హైదర్ ఇగ్బాల్, గాడి పల్లి అనూఫ్, లింగం గౌడ్, రమేష్ గౌడ్, బలరాం, జాతీయ ఉపాధి మాజీ మెంబర్ సద్గుణ రవీందర్, పులి బాలచంద్రం, , మాజీ ఎంపీటీసీలు, సర్పం చులు, మాజీ సర్పంచులు, వివిధ కులాల సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బీసీ ఉపాధ్యాయులకు బిసి కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయులకు శాలువా పూల మాల వేసి ఘనంగా సన్మానం చేశారు.

గద్దర్‌కు నివాళులు..

యుద్ధనౌక, ప్రజా గాయకుడు గద్దర్ ఇటీవల మృతి చెందడంతో సమావేశం ప్రారంభ దశలోనే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.



పనికి తగ్గ వేతనం చెల్లించాలి

నవ తెలంగాణ-దౌల్తాబాద్

గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని కాని ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఇంద్రప్రియల్, దౌల్తాబాద్ ఆశ వర్కర్ల అధ్యక్షులు కౌకూరి బాలమణి రేణుకలు తెలిపారు. ఈ మేరకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఇంద్ర ప్రియల్ దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు నాగరాజ్, అశ్లేషకు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం వారు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. టీబీ, లెప్రసి,కంటి వెలుగు సంబంధించిన తదితర పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆశ వర్కర్లకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. లక్ష్మి, రేణుక, మంజుల, శ్యామల, లావణ్య, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



నవ తెలంగాణ రాయపోల్: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లు ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని కాని ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం 18 వేల రూపాయాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే సప్లై చేయాలని డిమాండ్ చేశారు. టీబీ,లెప్రసి,కంటి వెలుగు సంబంధించిన తదితర పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆశాలకు సంబంధంలేని అధనపు పనులను రద్దు చేయాలని 2021 సంవత్సరంలో ఆరు నెలలు పెండింగ్లో ఉన్న పిఆర్సి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. సుజాత, నవిత, సవిత, నాగమణి ,బాలమణి, గిరిజ, యాదమ్మ, భాగ్యలక్ష్మి, రజిత, వనజ ,సుకన్య, కవిత, లావణ్య లత, రేణుక ,మార్త, సునిత, భార్గవి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ అవార్డు అందుకుంటున్న జయకుమార్



నవ తెలంగాణ - దౌల్తాబాద్

జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలో మంగళవారం జిల్లా చైర్ పర్సన్ రాధాకృష్ణ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు సంబంధించిన ప్రశంస పత్రాన్ని, మెమొంటను చిగురుపల్లి జయకుమార్ అందుకోవడం సంతోషకరమని మండల విద్యాధికారి బండి నరసవ్వ అన్నారు. జయ కుమార్ ఉమ్మడి మెదక్ జిల్లాలో వందలాది మంది ఉపాధ్యాయులను తయారు చేసిన ఘనత ఆయనకి దక్కిందన్నారు. ప్రస్తుతం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో అసిస్టెంట్ ఆంగ్లం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తు బడుగు బలహీన వర్గాల పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులు బడికి రాకపోతే తానే స్వయంగా ఇంటికి వెళ్లి తల్లిదండ్రుల సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా చూడడంలో ఆయననే సాటి న్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర











జిల్లా సెక్టరియల్ అధికారి బేతి భాస్కర్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

సమాజంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అని, ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఎదగడం ఉపాధ్యాయ వృత్తికి గర్వకారణమని జిల్లా సెక్టరియల్ అధికారి బేతి భాస్కర్ అన్నారు. ప్రోగ్రెసివ్ పేరెంట్స్ లీగ్ అధ్వర్యంలో మంగళవారం మిట్టపల్లి బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో భాస్కర్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులను ఇష్టపడిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడతారని అదేవిధంగా విద్యార్థులను ఇష్టపడిన ఉపాధ్యాయులు అనేక విజయాలు సాధిస్తారని చెప్పారు. ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తుందన్నారు. ఈ 21వ శతాబ్దంలో ఉత్తమమైన, ఉన్నతవిద్య కోసం, సమాజంలో స్త్రీ, పురుష సామాజిక సమానత్వం కోసం ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఉపాధ్యాయులు వారు ఎదుర్కొన్న కష్టాలను, అనుభవించిన బాధలను, వారు నేర్చుకున్న కొత్త అంశాలను ధారపోస్తేనే విద్యార్థులు ఉత్తములుగా ఎదుగుతారని, అలాంటి ఉపాధ్యాయులను నేడు అనేక రకాలుగా కించపరుస్తున్న దుస్థితి ఏర్పడడం బాధాకరమన్నారు. ఉపాధ్యాయులను ఎగతాళి చేస్తే సమాజం భ్రష్టు పట్టిపోతుందని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సిద్దిపేట జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ నిర్మల మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయుల కృషి ఫలితంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. ఇష్టపడి చదివిన ప్రతి విద్యార్థి ఉన్నత శికరాలలో స్థిరపడతారని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి మాట్లాడుతూ పదవ తరగతిలో 10 జీపీఎస్ సాధించి ఇంటర్మీడియట్ విద్యార్థులు జేఈఈ ప్రతిభ పోటీ పరీక్షలో పాల్గొని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందాలని నీట్ ద్వారా మెడికల్ కళాశాలలో అడ్మిషన్ పొందినట్లు తెలిపారు తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలలో తలెత్తిన చిన్న చిన్న సమస్యలను అధిగమిస్తున్నామని చెప్పారు. పిపిఎల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మెట్ల శంకర్, కొండ్రా లావణ్య , పిపిఎల్ జిల్లా అధ్యక్షులు బండి తిరుపతి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గాజుల బాబు, స్వేరోస్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ ఉప్పలేటి బాబు, పిపిఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధులు మాట్లాడారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలో తలెత్తిన సమస్యల పరిష్కారం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను సిబ్బందిని శాయవా కప్పి, జ్ఞాపకానంద చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ రాజు, గాజుల నందం, స్వామి, అందే భూపాల్, వెంకట స్వామి, మనేవ్వ, కవిత, పర్శరంలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: సమాజ చైతన్యంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని, అవార్డులు రావడంతోనే సంతోషపడద్దని, నీపై ఇంకా ఎక్కువగా భారం ఉందని, తమ దగ్గర చదివే పేద విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీసుకురావడానికి అందరూ కృషి చేయాలని జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ సూచించారు. పట్టణంలోని టీటీసీ భవన్ లో మంగళవారం ఎంపికైన 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులను డిఈఓ శ్రీనివాసరెడ్డి తో కలిసి ఆమె పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ కృషి మూలంగానే పదవ తరగతిలో జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచిందని వచ్చే సంవత్సరం మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేయాలన్నారు. మంత్రి హరీశ్ రావు సహకారంతో సిద్దిపేట జిల్లా విద్యా హబ్ గా మారిందన్నారు. అవార్డులు రావడంతోనే ఆగిపోకుండా, పేద విద్యార్థులకు మరిన్ని సేవలందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మన ఊరు మనబడి పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆహారాన్ని అన్ని రకాల సౌకర్యాలను పేద విద్యార్థులకు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, బాధ్యులు, ప్రతినిధులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ మండల కేంద్రంలోని కళాశాలలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కటికెల ఓం ప్రకాష్ తనకు విద్యనేర్పిన కళాశాలను మంగళవారం గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యను అందిస్తున్న అధ్యాపకులకు తనదైన శైలిలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యనేర్పిన గురువులను ఎప్పుడు మరువకూడదు అన్నారు. జీవితంలో తల్లిదండ్రుల తర్వాత జీవితాన్ని గురించి జ్ఞాన బోధ చేసేది గురువులు మాత్రమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో గురువులను మరవకూడదన్నారు. అందుకే ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకుని నాకు తోచినంతలో చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు అశోక్ , కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే సెలబ్రేషన్స్ స్థానిక వైశ్య భవనంలో అత్యంత వైభవంగా వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. 15 మంది ఉపాధ్యాయులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి , జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్, కొర్తివాడ రాజేందర్ లు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని, దేశ భవిష్యత్తు వారి చేతిలోనే ఉంటుందని, ఒక సైంటిస్ట్ కావాలన్నా, ఒక ఇంజనీర్ కావాలన్నా, ఒక డాక్టర్ కావాలన్నా ఎలాంటి గొప్ప వ్యక్తులనైన తీర్చిదిద్దాలంటే ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సిద్దిపేట వాసవి క్లబ్ ద్వారా 8 నెలలో సుమారు 350 వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. టీచర్లు కల్లెపల్లి శ్రీనివాస్ (డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్), నాగేందర్ (అల్లిపూర్), ఉమారాణి (కొండపాక), భవాని (నాగపురి), నరసింహ రెడ్డి (అందె), వెంకట్ సురేష్ కుమార్ (రామంచ), వసంత (చిన్నకోడూరు), మహేందర్ (చర్ల అంకిరెడ్డిపల్లి), రవి కిరణ్ (ఎల్లారెడ్డి పేట), అజయ్ కుమార్ (అందె), రవీందర్ రెడ్డి (హబ్సిపూర్), సుధాకర్ (గణపురం), నగేష్ (ఏటిగడ్డ కృష్టాపూర్), రవీందర్ (గోనేపల్లి) ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గంప కృష్ణమూర్తి, యాద శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ పుల్లూరి శివకుమార్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి హరి కిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి బూరుగు వేణుగోపాల్, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, మాజీ అధ్యక్షులు జైన సత్యం, లింగ శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, బుక్క శివ, ఉప్పల రమేష్ గారు, కొండూరు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ కొండపాక: ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కుకునూరుపల్లి, దుద్దెడ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పొల్కంపల్లి జయంతి నరేందర్ దుద్దెడ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్ ధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కరించారు. అలాగే పలు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి మేమొంటో అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవ వెలకట్టలేని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది అని విద్యార్థులు తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయులకు సమాన గౌరవం ఇవ్వాలని ఉపాధ్యాయులు లేనిదే సమాజం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ, నాగేందర్, ఎల్లం రాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి: బాలల స్థాయి నుండి విజ్ఞానం అందజేస్తూ బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చిదిద్ది ఉన్నతమైన స్థాయికి ఎదగడానికి కృషి చేయడంలో గురువులదే ప్రధాన భూమికని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు హిమబిందు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణంలో గురుపూజోత్సవ వేడుకలను ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వీ.నర్సింహ చారీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు హిమబిందు డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలు వేసి గురుపూజోత్సవ వేడుకలను ప్రారంబించారు. విద్యను భోదించే గురువుల సూచనలను పాటించిన విద్యార్థులు జీవితాలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని హిమబిందు సూచించారు.ప్రతి ఒక్క విద్యార్థి గురువుకు సముచిత ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఉన్నత శిఖరాగ్రాలకు చేరుకుంటారని శివ కుమార్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని అయా గ్రామాల పాఠశాలల్లో ఉపన్యాస పోటీలతో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కళాశాల భోధన సిబ్బంది రాజేశ్వర్, అయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: పట్టణంలోని భారత్ నగర్ లోని శ్రీవాణీ టెక్నో స్కూల్లో మంగళవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. సత్యం మాట్లాడుతూ అజ్ఞానం అనే అందకారాన్ని తొలగించి, విజ్ఞానాన్ని ఇచ్చేది గురువని, తల్లిదండ్రుల తర్వాత ఆ స్థానం గురువులకు ఉందని అన్నారు. మాతృదేవోభవ: పితృదేవోభవ: ఆచార్యదేవోభవ: తల్లి జన్మనిస్తుంది, తండ్రి ఆలన పాలన చూస్తాడని, గురువు తన మేధస్సుతో విద్యార్థులను ఓ అద్భుత శక్తిగా మలుస్తాడన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ జోగిపేట : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జోగిపేటలోని ఎస్బీఐ (పోస్టాఫీసు బ్రాంచి) ఆధ్వర్యంలో మంగళవారం నలుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులు ఆకుల.మాణయ్య, త్రినాథరావు, యాదయ్య, మహేష్లను బ్యాంకు మేనేజర్ మాధురి శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించిన అనంతరం ఆమె వారి సేవలను కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని, ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత వారిదన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నరేష్బాబు, దుర్గరాజ్ ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సూరంపల్లి ఉపసర్పంచ్ అవిశ్వాసంపై స్టే



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని సూరంపల్లి ఉప సర్పంచ్ బొల్లం స్వామి పై స్థానిక సర్పంచ్ అయ్యగారి నరసింహులు కొంత మంది వాటి సభ్యులు కలిసి మంగళవారం అవిశ్వాసాన్ని చేయాలని ఆర్డీవో ఉత్తరంలో జారీ చేయడంతో ఉప సర్పంచ్ బొల్లం స్వామి వెంటనే హైకోర్టును ఆశ్రమించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం దళిత వాడలో వాడలో మురికి కాలువ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. రూ.4 లక్షలతో పనులను పూరి చేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ఆధారంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. రికార్డు చేయించకపోవడంతో పాటు తనపై అవిశ్వాసం పెట్టడం సమంజసం కాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్లేశం గంగాధర్ సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

హసన్ మీరాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మృతి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం హసన్ మీరాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పంజ చంద్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకుని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం చంద్రం భౌతికయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న చంద్రం మృతి అత్యంత బాధాకరం. పార్టీకి, ఆయన కుటుంబానికి చంద్రం లేనిలోటు తీరనిదని అన్నారు. అంతక ముందు మండల అధ్యక్షుడు కొంగరి రవితో కలిసి చెఱకు శ్రీనివాస్ రెడ్డి పంజ చంద్రం పాడే మోసి అంత్యక్రియలు ముగిసే సరికి అక్కడే ఉన్నారు. కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగర రవి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అనంతుల రాజుమహిపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరాం నరేందర్, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

11న ఆశ వర్కర్ల చలో హైదరాబాద్



నవ తెలంగాణ జహీరాబాద్

వైద్యరంగంలో, పేదలకు సేవలు అందిస్తున్న ఆశ వర్కర్ల కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయించడం సరైంది కాదని సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎస్ మహిపాల్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని వివిధ పిహెస్సీలలో వైద్యులకు మెమొరండాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారానికి ఈనెల 11న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆశ వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ తో పాటు వివిధ పీహెచ్సీలలో సిఐటియు కార్యకర్తలు, ఆశ వర్కర్ల కనీస వేతనం ఇవ్వాలని పర్మినెంట్ చేయాలని అనేక సేవలందిస్తున్న ఆషాలను ప్రభుత్వం చిన్న చూపు చూడడం సరైనది కాదని పరితోషికాలతో సరిపెట్టడం సరైనది కాదని అన్నారు. వీరికి అనేక సమస్యలు ఉన్న పెద్ద ఎత్తున పనులు చేయించుకుంటూ ప్రభుత్వం వెట్టిచాకే చేయిస్తుందని తక్షణమే కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 11న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆషాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందమ్మ, విజయలక్ష్మి, శోభ, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఇల్లు నిర్మించి ఇస్తా



నవ తెలంగాణ- గజ్వేల్

వారంలోగా ఇంటిని నిర్మించి గృహ ప్రవేశం అయ్యేలా కృషి చేస్తానని ఆ వృద్ధ మహిళకు హామీ ఇచ్చారు బిజెపి నాయకులు నంద గౌడ్. గజ్వేల్లో ఇల్లులేని నిరుపేద మహిళకు బాసటగా నిలుస్తానని మంగళవారం చెప్పారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు నందన్ గౌడ్ 9వ వార్డులో నివాసముండే మాదారం బుచ్చమ్మ ఇల్లు లేదని విషయం తెలుసుకుని ఆ వృద్ధురాలు గుడిసె, పరిసరాలను పరిశీలించారు. వారంలో ఇల్లు నిర్మించేలా చూస్తామని హామీ ఇచ్చారు. తక్షణమే ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించి వారంలోగా గృహప్రవేశం చేసుకునేలా చూస్తానంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయానా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి దుస్థితి నెలకొనడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం అంతటా పేదలకు డబుల్ బెడ్రూంలు కట్టిస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్కు గజ్వేల్ వృద్ధురాలు దుస్థితిని గూర్చి తెలియకపోవడం దురదృష్టకరమన్నారు.

చిటికుల లక్ష్మారెడ్డి సేవలు అభినందనీయం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం బెజుగామ గ్రామానికి చెందిన చిటుకుల లక్ష్మారెడ్డి గ్రామానికి చెందిన విద్యార్థులకు చేయూతను అందిస్తున్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని బెజుగామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. అదేవిధంగా తల్లి దివంగత చిటుకుల శారద జ్ఞాపకార్థం విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ముదిరాజ్ కుటుంబానికి అండగా నిలిచిన నాయకులు



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలం బి జి వెంకటాపూర్ గ్రామానికి చెందిన పోకల గోపి గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగదేవపూర్ మండలం ముదిరాజ్ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్, మండల ముదిరాజ్ నాయకులు చెక్కల మహేష్ ముదిరాజ్ మృతుని కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియపారు.

అంతరం కుటుంబానికి 75 కిలోల సన్న బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు రాజలింగం, రమేష్, అమరేష్, స్వామి,రఘుపాల్, బాలరాజు, నర్సింహులు, బీమా శంకర్, రాజు, శంకర్, శ్రీను,నరేందర్ సురేందర్,గణేష్ , రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ సర్టిఫికెట్ల పరిశీలన

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్పేట పాలిటెక్నిక్ కళాశాలలో ఎంసెట్ విద్యార్థులకు మంగళవారం సర్టిఫికెట్లు వెరిఫికేషన్ నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తెలిపారు.ఈ ఎంసెట్ కౌన్సెలింగ్ 360 మంది హాజరైనట్లు వివరించారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్

ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



రానున్న ఎన్నికలలో హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ ఉంటుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయం కోసం ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకం కావాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయనుందని పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తారో చెప్పకుండా ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు.రోజు రోజుకు శ్రుతి మించుతున్న ప్రతిపక్ష పార్టీల దుర్మార్గ చర్యలను ఎండ గట్టి ఎక్కడికక్కడ బీఆర్ఎస్ శ్రేణులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ సిద్ధం కావాలని,ఎప్పటికప్పుడు ప్రజలతో మమైకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని, అందుకు కార్యకర్తలే ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యం చేసేవి వార్త పత్రికలు

వాసవీ క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్టుడే

నవ తెలంగాణ - సిద్దిపేట



సమాజంలో ప్రజలను చైతన్యం చేసేది వార్త పత్రికలని

వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ అన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా ముందస్తుగా స్థానిక పౌల్ట్రీ అసోసియేషన్ హాలులో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జరిగే ఏ రకమైన సేవలు అయినా ప్రజల దృష్టికి తీసుకువచ్చేది పాత్రికేయలేనని, వాసవి క్లబ్ చేస్తున్న సేవలను కూడా వారు పత్రికల ద్వారా ప్రజలకు అందజేయడం సంతోషకరమని అన్నారు. పాత్రికేయులు అంజన్న, సంజీవరెడ్డి, రాజు, రంగదాంపల్లి శీను, గరిపల్లి శ్రీనివాస్, సతీష్ కుమార్, బాబురావు, పాండు, వెంకటేష్, యాదవ రెడ్డి, శ్రీకాంత్, నరసింహ, రమేష్, కుమారస్వామి, భాస్కర్, స్వామి, శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్స్ గంప కృష్ణమూర్తి, యాద శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ పుల్లూరి శివకుమార్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ మాంకాళ నవీన్ కుమార్, జోన్ చైర్మన్ సోమ వనజ, రీజియన్ సెక్రెటరీ మాంకాళ శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొడుపునూరి కృష్ణవేణి, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, కోశాధికారి బూరుగు వేణుగోపాల్, తిమిశెట్టి విజయలక్ష్మి, పీఆర్వో అయిత శంకర్, కొండూరు వెంకటేశం, వెలిశాల పోషనాథం, బుక్క శివ కుమార్, కొండూరు సతీష్, జూలూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెరువు అలుగుల్లో కొట్టుకుపోయి వ్యక్తి మృతి

చెట్ల కొమ్మల మధ్య లభ్యమైన మృతదేహం

నవతెలంగాణ - గుమ్మడిదల



భారీగా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు అతివేగంతో అలుగులు పారుతున్నాయి. చెరువు అలుగులో కొట్టుకపోయి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. గుమ్మడిదల గ్రామానికి చెందిన కుమ్మరి సుధాకర్ మంబాపూర్ గ్రామ శివారులోని పటేల్ చెరువు అలుగు దాటుతున్నాడు. అలుగు ఉధృతంగా పారడంతో అతను నీటిలో కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న సిఐ వేణు కుమార్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. రెండు గ్రామాల ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులతో కలిసి సుధాకర్ కోసం తీవ్రంగా గాలించారు. మూడు గంటల సమయంలో కుమ్మరి సుధాకర్ మృతదేహం అలుగు వంతెన సమీపంలోని చెట్ల కొమ్మల మధ్య లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు సూచించారు.

అనుమానస్పదంగా ఎద్దు మృతి

నవతెలంగాణ- దౌల్తాబాద్



మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో ఎద్దు అనుమానస్పదంగా మృతి చెందింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జేర్ర రాజయ్య ప్రతిరోజు మాదిరిగానే సోమవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద పశువులపాకలో ఎద్దును కట్టేసి మేతను వేసి ఉంచారు. ప్రతిరోజు మాదిరిగానే మంగళవారం పశువుల పేడ తీసేందుకు రాజయ్య వెళ్లి చూసేసరికి ఎద్దు మృతి చెంది కనిపించింది. ఎద్దు విలువ సుమారుగా రూ.70 వేలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.